ప్రజాశక్తి
శుక్రవారం 27 జూన్ 2025 5 శ్రీ సత్యసాయి






పెనుకొండలో ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంపై చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న మంత్రి సవిత, అధికారులు, విద్యార్థులు,

నకి'లీలలు'..!

◆ గుడ్‌నైట్, డిటర్జెంట్ పౌడర్లు నకిలీవే ◆ విజిలెన్సు విచారణలో బహిర్గతం
◆ నకిలీ వస్తువులు స్వాధీనం ◆ పలువురిపై కేసు నమోదు





ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

'ఇందుగలదు.. అందుగలదు.. ఎందెందు వెతికి చూసినా.. అందందు నకిలీ కలదు..' అన్న చందంగా ప్రస్తుతం మార్కెట్లో నకిలీ వస్తువుల చలామణి జరుగుతోంది. ఇప్పటి వరకు రకరకాల నకిలీ వస్తువులను చూసి ఉంటాం. ఇప్పుడు డిటర్జెంట్ పౌడర్లు, గుడ్‌నైట్ లిక్విడ్‌లు కూడా నకిలీవి మార్కెట్లో వస్తుండటం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. అది కూడా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీ సంబంధించినవే రిటైల్ షాపుల్లోకి చేరుతున్నాయి. ఇవి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంటు తనిఖీల్లోనూ బహిర్గతమవడం చూసి ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

విజిలెన్సు ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారి వైబిపిటిఎ అధికారి ప్రసాద్ ఆదేశాల మేరకు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంటుతోపాటు జీఎస్టీ, లీగల్ మెట్రాలజీ, హిందుస్తాన్ యూనీలివర్ కంపెనీ ప్రతినిధులు సంయుక్తంగా జిల్లాలో తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా అనంతపురం, గుంతకల్లు పట్టణంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో వారికి విస్తుగొలిపే అంశాలు వెలుగులోకి వచ్చాయి. ప్రముఖ బ్రాండెడ్ కంపెనీలైన హిందూస్తాన్ యూనిలివర్, గోద్రేజ్ కంపెనీల బ్రాండ్‌లను పోలిన వస్తువులు నకిలీవి మార్కెట్లో కనిపించాయి. వాటిని సీజ్ చేశారు. ఇందులో చూసినప్పుడు అనంతపురం నగరంలోని గాంధీ బజారు రాజారాం కిరణ స్టోర్, సోమేశ్వర ట్రేడర్స్, లక్ష్మి జనరల్ స్టోర్స్‌లో నకిలీ గుడ్‌నైట్ దోమల నివారణకు వాడే లిక్విడ్, ఏరియల్, ట్రైడ్ డిటర్జెంట్ పౌడర్లు లభించాయి. గుంతకల్లు పట్టణంలో అంబిక జనరల్ స్టోర్స్, ఆరతి జనరల్ స్టోర్స్, భవాని కిరాణా స్టోర్స్, రాజ్ లక్ష్మి కిరాణ స్టోర్స్‌లోనూ ఇదే రకమైన నకిలీ వస్తువులు ఉన్నట్లు గుర్తించారు. విజిలెన్స్ అధికారులు వాటిని సీజ్ చేశారు. వీటి విలువ రూ.1.14 లక్షలు ఉన్నట్లు గుర్తించారు.

స్వల్ప తేడాలతో నకిలీలు

ఒకే రకమైన ప్యాకింగ్‌తో కూడిన నకిలీ వస్తువులు మార్కెట్లోకి వచ్చేస్తున్నాయి. ప్యాకింగ్‌లో చిన్నచిన్న తేడాలు మాత్రమే ఉంటాయని, వాటిని కనుక్కోవడం చాలా కష్టం అంటున్నారు. నకిలీ వస్తువులు అమ్మినట్టు ఫిర్యాదులొస్తే తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఇప్పుడు గుర్తించిన వరకు సంబంధిత షాపు యజమానులపై చట్టపరమైన చర్యలుంటాయని చెప్పారు.

తనిఖీల్లో పాల్గొన్న అధికారులు

నకిలీల వ్యవహారంపై నిగ్గు తేల్చేందుకు రెండు బృందాలుగా జరిగిన తనిఖీల్లో డీఎస్పీ ఎం.నాగభూషణం, సిఐ కె.శ్రీనివాసులు, జమాల్ బాషా, ఎ. జె.వాసు ప్రకాష్, ఎఇఇ ఎల్.రవీంద్రనాథ్, కమర్షియల్ ట్యాక్సు అధికారులు డి.హుస్సేన్ పీరా, జీఎస్టీ ఆఫీసర్ విజయలక్ష్మి, లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ ఖాజ హుస్సేన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయిని రాష్ట్రానికి తెచ్చింది వైసీపీనే..!

కూటమి పాలనలో గంజాయిని నిర్మూలిస్తున్నాం

యువత మాదక ద్రవ్యాల జోలికెళ్లొద్దు : మంత్రి సవిత

ప్రజాశక్తి-పెనుకొండ

గంజాయిని రాష్ట్రానికి పరిచయం చేసిన పార్టీ వైసీపీ అని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత తెలిపారు. ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి అంబేద్కర్ సర్కిల్ మీదుగా దర్గా సర్కిల్, తెలుగు తల్లి సర్కిల్ వరకు విద్యార్థులు, మహిళా సంఘాలు, అధికారులతో కలిసి ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజానికి చెడు చేయాలని చూస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించమన్నారు. మాదక ద్రవ్యాలు వాడిన వారు తన అమ్మ, సోదరి, కూతురు అని చూడకుండా ఎన్నో అఘాయిత్యాలకు పాల్పడతారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి వైపు కాకుండా మాదక ద్రవ్యాలప్రదేశ్‌గా మార్చారన్నారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వంలో గంజాయి పంటలు వేసి, గంజాయిని పండించి యువత భవిష్యత్తును నిర్వీర్యం చేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గంజాయి కట్టడికి పూర్తి చర్యలు చేపట్టామని తెలియజేశారు. మాదక ద్రవ్యాలు వాడినా, వాటితో వ్యాపారాలు చేసే వారు ఎంతటి వారినైనా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గంజాయి గురించి తెలియక పంటలు పెట్టిన వారికి ఉపాధి చూపించి సంఘ విద్రోహమైన మాదక ద్రవ్యాల జోలికి వెళ్లకుండా వారికి భవిత చూపిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. అనంతరం మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పని చేయాలంటూ ప్రతిజ్ఞ చేశారు. ర్యాలీలో ఆర్డీవో ఆనంద్‌కుమార్, డీఎస్పీ నర్సింగరావు, సిఐ రాఘవన్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, నగర పంచాయతీ కమిషనర్ సతీష్ కుమార్, అన్ని శాఖల అధికారులు మహిళలు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

స్త్రీ నిధి రుణాలను సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చెన్నేకొత్తపల్లి

కూటమి ప్రభుత్వం అందిస్తున్న స్త్రీ నిధి రుణాలను ప్రతి సభ్యురాలు సధ్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. చెన్నేకొత్తపల్లిలో గురువారం స్త్రీ నిధి క్రెడిట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మండలంలోని 198 మహిళా స్వయం సహాయక సంఘాల్లోని 441 మంది సభ్యులకు రూ. 4.38కోట్ల స్త్రీనిధి రుణాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం చంద్రబాబు డ్వాక్రా సంఘాలు తీసుకురావడం వల్లే మహిళలు స్వయం ఉపాధితో పాటు వివిధ రకాల వ్యాపారాలు చేస్తున్నారని, పిల్లలను ఉన్నత చదువులు చదివించుకుంటు న్నారన్నారు. ప్రధానంగా ఆర్థికాభివృద్ధి సాధించారన్నారు. ఈ రుణాలను ఇంటి అవసరాలకు కాకుండా ఏదైనా వ్యాపారం లేదా ఉపాధి పొందేలా సద్వినియోగం చేసుకోవాలన్నారు. లేనిచో తిరిగి చెల్లించడం కష్టమవుతుందన్నారు. ప్రతి మహిళ తీసుకున్న రుణానికి క్రమం తప్పకుండా కంతులు చెల్లించాలని సూచించారు. ప్రభుత్వం మహిళలకు ఎన్నో రకాలుగా ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. ప్రధానంగా మహిళలు తమ పిల్లల మీద ప్రత్యేకంగా దృష్టి సారించాలని వారి చదువు, ప్రవర్తన, కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. అర్హులకు తల్లికి వందనం అందకపోతే టిడిపి నాయకులు వారి వివరాలను అధికారులు దృష్టికి తీసుకెళ్లి వర్తించేలా చూడాలన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఆర్థిక సాయం అందుతుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.



మహిళలకు స్త్రీ నిధి రుణాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సునీత

ఆర్థిక సమగ్రతకై కార్యాచరణ రూపొందించాలి

ప్రతి ఒక్కరికీ బ్యాంకింగ్ సేవలందాలి : కలెక్టర్ టిఎస్.చేతన్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జిల్లా వ్యాప్తంగా ఆర్థిక సమగ్రతకై సమగ్ర కార్యాచరణ రూపొందించి ప్రతి ఒక్కరికీ బ్యాంకింగ్ సేవలు అందించాలని కలెక్టర్ టిఎస్.చేతన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక జిల్లా కన్సల్టేటివ్ కమిటీ(డిసిసి) బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక సమగ్రత పథకాలైన ప్రధానమంత్రి జనధన్ యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, పిఎం జీవనజ్యోతి యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి ఆర్థిక స్వావలంబన పథకాలపై జులై 1 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకూ విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. బ్యాంకు సౌకర్యం లేని గ్రామాలకు బ్యాంకు సేవలను విస్తరించడం, తదితర అంశాలపై సమీక్షించారు. 5వేల జనాభా కలిగి బ్యాంకింగ్ సౌకర్యం లేని అమడగూరు మండలంలోని తుమ్మల, ధర్మవరం మండలంలోని రాయలచెరువు, హిందూపురంలోని చలివెందల, మలుగూరు, మడకశిరలోని ఆమిదాలగొంది, ముదిగుబ్బ మండలంలోని గుంజేపల్లి, దొరిగల్లు, పరిగి మండలంలోని మోద, రామగిరి మండలంలోని నసనకోట, రొళ్లలోని బొమ్మగుండన, తలుపులలోని పెద్దన్నవారిపల్లి, తనకల్లు మండలంలోని కొక్కంటి గ్రామాలను ఆర్థిక మంత్రిత్వ శాఖ గుర్తించిందని, ఈ గ్రామాల్లో వీలైనంత త్వరగా బ్యాంకు శాఖలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతకుముందు సమావేశానికి సంబంధించిన అజెండా వివరాలను జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎవి.రమణకుమార్ కలెక్టర్‌కు వివరించారు. సమావేశంలో డిఆర్‌డిఎ ఎపిఎం రాజశేఖర్, నాబార్డ్ డిబిఎం అనురాధ, రూడ్ సెట్ డైరెక్టర్ విజయలక్ష్మి, పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు, పశువర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ అధికారి సుబ్బారావు, పలువురు బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ టిఎస్.చేతన్

భూ సేకరణపై గ్రామసభలు : కలెక్టర్

సోలార్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సంబంధించి భూ సేకరణపై గ్రామసభలు నిర్వహించాలని కలెక్టర్ టిఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోలార్ పవర్ ప్రాజెక్టులపై గురువారం స్థానిక కలెక్టరేట్లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సేకరణ ప్రక్రియలో భాగంగా సంబంధిత గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ప్రజల అభిప్రాయాలు పొందిన తర్వాత సమగ్ర నివేదికలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో సువర్ణ, ఇతర రెవెన్యూ అధికారులు, నెడ్ క్యాప్ అధికారులు, వివిధ సోలార్ పవర్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-పెనుకొండ

కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, తదితర డిమాండ్ల పరిష్కారం కోసం జులై 9వ తేదీ చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు సమ్మెలో పాల్గొననున్నట్లు తెలుపుతూ గురువారం నగర పంచాయతీ కమిషనర్ సతీష్‌కుమార్‌కు సమ్మె నోటీసు అందజేశారు. సిఐటియు మండల కన్వీనర్ బాబావలి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్స్‌గా మార్చడం కార్మికుల హక్కులను హరించడమే అన్నారు. కార్మికులకు నష్టం కలుగజేసే లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఆప్కాస్ రద్దు చేసి ప్రయివేట్ ఏజెన్సీలకు అప్పగించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకుని మున్సిపల్ పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటేష్, నరసింహ, చంద్ర, లక్ష్మీదేవి, నరసమ్మ, జబ్బార్, హరిణి, మణి, చలపతి, అశ్వర్థ, వెంకటేష్, తదితర కార్మికులు పాల్గొన్నారు.



నగర పంచాయతీ కమిషనర్‌కు సమ్మె నోటీసు ఇస్తున్న కార్మికులు, నాయకులు

టిడిపి మండల కన్వీనర్‌కు సన్మానం

ప్రజాశక్తి-పెనుకొండ

మండల టిడిపి నూతన కన్వీనర్‌గా ఎన్నికైన దండు ఈశ్వర ప్రసాద్‌ను గురువారం పెనుకొండ కురుబ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మంత్రి సవిత క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు. టిడిపి కురుబలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మంత్రి సవిత అండదండలతో దండు ఈశ్వర ప్రసాద్ పార్టీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. పార్టీలో అన్ని వర్గాలను కలుపుకుని గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యక్షులు రామాంజనేయులు, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు రెబ్బుల మల్లికార్జున, సిద్ధ లింగప్ప, నంజుండ, శివ, రవి, ముత్యాలు, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మండల కన్వీనర్ల నియామకం

మడకశిర : ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు గురువారం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలతో పాటు పట్టణ నూతన కన్వీనర్లను ఎంపిక చేశారు. మడకశిర మండల రూరల్ కన్వీనర్‌గా సి.నాగరాజు, పట్టణ కన్వీనర్‌గా నాగరాజు, గుడిబండ- లక్ష్మీనరసప్ప, అమరాపురం-దేవగానపల్లి కృష్ణమూర్తి, అగళి-మధూడి తిప్పేస్వామి, రొళ్ల- గొల్లహట్టి జికె.ఈరన్నలను ఎంపిక చేశారు. అలాగే పట్టణ ప్రధాన కార్యదర్శిని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. గతంలో పార్టీ కోసం పనిచేసిన వారికి ప్రాధాన్యత కల్పించామని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

డెయిరీ మహిళా సహకార సంఘాలు ఏర్పాటు

ప్రజాశక్తి-సోమందేపల్లి

పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలోని గుడిపల్లి గ్రామంలో డెయిరీ మహిళా సహకార సంఘాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎడి శివశంకర్‌నాయక్ పేర్కొన్నారు. సోమందేపల్లిలో గురువారం ఎడి మాట్లా డుతూ జిల్లా వ్యాప్తంగా కొన్ని గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్ట్ కింద డెయిరీ మహిళా సహకార సంఘాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో మహిళా పాడి రైతులు సభ్యులుగా ఉండాలన్నారు. ప్రభుత్వం పాడి రైతుల ఇబ్బందులు, పాడి రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి ఈ సంఘాలు ఓ ప్లాట్ ఫారంగా ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో మండల వెటర్నరీ డాక్టర్ హేమలత, భారతి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు

రొళ్ల : రొళ్లలో గురువారం గౌరమ్మ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మండల అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నూతన కన్వీనర్, కో కన్వీనర్లను ఎన్నుకున్నారు. సమావేశానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జిఎల్.నరసింహులు, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీదేవి హాజరయ్యారు. యూనియన్ కన్వీనర్‌గా గౌరమ్మ, కోకన్వీనర్‌గా గోపాల్‌ను ఎన్నుకున్నారు. నూతనంగా కన్వీనర్, కోకన్వీనర్ మాట్లాడుతూ మండలంలో అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. జులై 9వ తేదీ దేశ వ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.

చిరంజీవి అభిమాని దీక్ష విరమణ

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండలంలోని నల్లగొండ రాయినపల్లికి చెందిన మెగాస్టార్ చిరంజీవి అభిమాని హెచ్. రామ కృష్ణ మూడు రోజులుగా దీక్ష చేపట్టారు. ఈ విషయం తెలియడంతో అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రవణంస్వామి నాయుడు, అధ్యక్షులు మహేష్, రాష్ట్ర అధ్యక్షులు భవాని రవికుమార్ గురువారం ఆ గ్రామం వెళ్లి రామకృష్ణ చేత దీక్ష విరమింప చేయించారు. వారు మాట్లాడుతూ రామకృష్ణ దీక్ష విషయం చిరంజీవి వరకూ వెళ్లిందన్నారు. ఆయన సూచనలతోనే తాము ఇక్కడికి వచ్చామని, త్వరలోనే రామకృష్ణ మెగాస్టార్ చిరంజీవిని కలిసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మహబూబ్‌బాషా, నరసింహమూర్తి, గంగాధర్, వీర మహిళ సుమిత్ర రాయల్, కొల్లప్ప, వరలక్ష్మి, శిరీష, గోరంట్ల, పెనుకొండ, చిలమత్తూరు మండలాల చిరంజీవి అభిమాన సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.



రామకృష్ణ చేత దీక్ష విరమింపచేయిస్తున్న భవాని రవికుమార్

ఇంటి వద్దకే రేషన్

ప్రజాశక్తి-సోమందేపల్లి

సోమందేపల్లిలో 60 ఏళ్ల దాటిన వృద్ధులకు గురువారం రేషన్ డీలర్లు రమేష్, తూముకుంట బాలు, నిమ్మకాయల పరంధామ ఇంటి వద్దకే వెళ్లి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. డీలర్లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఎటువంటి అవినీతికి తావు లేకుండా లబ్ధిదారులకు రేషన్ బియ్యం అందజేస్తున్నామన్నారు. గత వైసిపి ప్రభుత్వం లాగా ఎక్కడో ఒక బజారులో బండి పెట్టుకొని అందర్నీ గుంపేసుకుని బియ్యం అందించే విధానా నికి స్వస్తి చెప్పి వయో వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి బియ్యం అందజేస్తున్నామన్నారు. వృద్ధులకు వారి ఇంటి దగ్గరికి వెళ్లి రేషన్ సరుకులు అందజేస్తుంటే వారు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని, మాకు కూడా చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

రొద్దం : రొద్దంలో నాలుగు రోజులు ముందుగానే రేషన్ డీలర్లు వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దకే నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు మండల డీలర్ల సంఘం అధ్యక్షులు పైగేరి సిద్ధన్న తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం మండల వ్యాప్తంగా సివిల్ సప్లై అధికారుల పర్యవేక్షణలో రేషన్ డీలర్లు 65 ఏళ్ళ పైబడిన వృద్ధులు, వికలాంగులు, మంచానికి పరిమితమైన వారికి ఇంటి వద్దకే వెళ్లి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా రొద్దంలోని షాపు నంబర్-2లో బియ్యం పంపిణీ చేశామని, దీంతో వృద్ధులు, వికలాం గులు హర్షం వ్యక్తం చేస్తున్నారని సిద్దన్న తెలిపారు.



వృద్ధునికి రేషన్ పంపిణీ చేస్తున్న డీలర్

త్వరలో నిరుద్యోగ యుతకు శిక్షణ

మెగా జాబ్‌మేళాలో ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

ప్రజాశక్తి-మడకశిర

స్కిల్ డెవలప్మెంట్, పరిశ్రమ లకు బ్రాండ్ అంబాసిడర్ సిఎం చంద్ర బాబు అని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు పేర్కొ న్నారు. ఎమ్మెల్యే రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్య క్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి ఆధ్వర్యంలో గురువారం పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది లోనే మడకశిరలో 4 మెగా జాబ్‌మేళాలు నిర్వహిం చామన్నారు. ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ యువతీ యువకులకు ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా ముందుకెళ్తున్నామన్నారు. నియోజకవర్గంలో సోలార్ హబ్ ఏర్పాటు కాబోతున్న తరుణంలో నిరుద్యోగ యువతీ, యువకుల కోసం అతి త్వరలో పట్టణం లోని డిగ్రీ కళాశాలలో శిక్షణ తరగతులు నిర్వహిస్తా మన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, విఎం.పాండురంగప్ప, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బిఎస్.గురుమూర్తి, మండల కన్వీనర్లు లక్ష్మీనారాయణ, మద్దనకుంటప్ప, గణేష్, కుమార స్వామి, దాసిరెడ్డి, నాయకులు జికె.ఈరన్న, తిప్పే స్వామి, కృష్ణమూర్తి, లక్ష్మీనర్సప్ప, పాల్గొన్నారు.



జాబ్‌మేళాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

పాపం పసిపాప


కేరళలో చిన్నారిని విక్రయించిన తల్లిదండ్రులు.?

కదిరిలో పోలీసుల విచారణ

తల్లి ఒడిలో తల్లి ప్రేమను పంచుకుంటూ ఆనందంగా ఆడుకోవలసిన వయసులో ఓ చిన్నారి పరాయి తల్లి ఒడిలో ఆడుకోవలసిన దుస్థితి ఏర్పడింది. ఆర్థిక ఇబ్బందులతో కన్న కూతురును తల్లిదండ్రులు మరొకరికి విక్రయించినట్లు సమాచారం. అందుకు సంబందించిన వివరాలు..

ప్రజాశక్తి - కదిరి టౌన్


కదిరి మండలం లోని ఓ తండా కు చెందిన దంపతులు శ్రీవాణి, రవీందర్ నాయక్‌కి ముగ్గురు సంతానం కాగా బ్రతుకు దెరువు కోసం వారు కేరళకి వెళ్లారు. అయితే చిన్నారి తండ్రి రవీందర్ నాయక్ అనారోగ్యానికి గురయ్యారు. రవీందర్ నాయక్ చికిత్స కోసం మూడేళ్ల చిన్నారిని కేరళలో విక్రయించినట్లు విశ్వసనీయ సమాచా రం. కేరళ నుండి చిన్నారి తల్లిదండ్రులు సొంతూరుకు చేరుకున్నారు. చిన్నారి కనపడకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు రవీందర్‌నాయక్ దంపతులను నిలదీశారు. చిన్నారి తల్లిదండ్రులకు మూడో సంతానం కావడంతో ఒకవైపు తండ్రి అనారోగ్యం మరోవైపు కుటుంబ పోషణ భారం కావడంతోనే చిన్నారిని విక్రయించినట్లు బంధువులు ఆరోపిస్తూ వారితో గొడవపడ్డారు. చిన్నారి విక్రయ ఘటన బయటకు పొక్కడంతో చిన్నారి తల్లిదండ్రులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఘటనపై పోలీసులను వివరణ కోరగా ఘటనకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదు అందలేదని పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని కదిరి యుపిఎస్ సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.



తల్లితో చిన్నారి

విద్యామిత్ర కిట్లు పంపిణీ

గోరంట్ల : పట్టణంలోని ఎంఆర్‌సి సమీపంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో గురువారం టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, మాజీ ఎంపీపీ విద్యాధరణి విద్యార్థులకు విద్యా మిత్ర కిట్లు పంపిణీ చేశారు. బాలకృష్ణ చౌదరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్‌కు దీటుగా విద్యనందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. విద్యార్థులకు తల్లికి వందనం, విద్యామిత్ర కిట్లు, మధ్యాహ్న భోజనం, తదితర సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోవాలన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్చాలని కోరారు. కార్యక్రమంలో ఎంఇఒలు జాన్‌రెడ్డప్ప, గోపాల్, నాయకులు వేణు రాయల్, గిరిధర్‌గౌడ్, రఘునాథ్‌రెడ్డి, అజంతుల్లా, వృషభ పాల్గొన్నారు.



విద్యా మిత్ర కిట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

ట్రిపుల్ ఐటికి 'గురుకుల' విద్యార్థులు

ప్రజాశక్తి - చిలమత్తూరు

మండలంలోని టేకులోడు ఎంజెపి బీసీ బాలికల గురుకుల పాఠశాల రాష్ట్రస్థాయిలో ఎన్నో సార్లు ప్రశంసలు అందుకున్న విద్యాసంస్థగా నిలుస్తోంది. పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్.స్పందన, కె.హేమబాయి,(నూజివీడు ట్రిపుల్ ఐటీకి), సి.భానుశ్రీ, డి.కీర్తన (ఆర్కే వ్యాలీ ఒంగోలు ట్రిపుల్ ఐటీకి) ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి, పాఠశాల సిబ్బంది సీట్లు పొందిన విద్యార్థులను అభినందించారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యనందించడమే లక్ష్యమని ఆమె తెలిపారు.

ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - కొత్తచెరువు

కొత్తచెరువులోని శ్రీ సత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిరుద్యోగ యువకులకు ఉచిత ఆర్మీ పోలీస్ ఎయిర్ ఫోర్స్ ఉద్యోగాలు పొందడానికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని. కొత్తచెరువు సిఐ మారుతి శంకర్ తెలిపారు ప్రతిరోజు ఉదయం ఆరు గంటలకు ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందన్నారు మండలంలోని యువకులు నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వృద్ధులకు ఇంటి వద్దే రేషన్

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వృద్ధులకు, వికలాంగులకు, మంచానికి పరిమితమైన వారికి నేరుగా వారి ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేయడం జరిగిందని తహశీల్దార్ సురేష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం కొన్ని డీలర్ షాపులను తనిఖీ చేశారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 26 నుండి 30వ తేదీ వరకు ఐదు రోజులు పాటు జూలై నెల రేషన్ ఇళ్ల వద్దకే పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మిగిలిన వారందరూ 15వ తేదీ లోపు ప్రతి నెల స్టోర్ల వద్దకు వెళ్లి నిత్యావసరకులు తెచ్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఎస్‌డిటి చెన్నకేశవులు, వీఆర్వో రవి శేఖర్ రెడ్డి, డీలర్ అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎడిఎగా సనావుల్లా

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి డివిజన్ నూతన వ్యవసాయ సహాయ సంచాలకులుగా జాఫర్ సనావుల్లా గురువారం బాధ్యతలు స్వీకరించారు .ప్రస్తుతం కదిరి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులుగా పనిచేస్తున్న సత్యనారాయణ బదిలీపై ఉరవకొండకు వెళ్లారు. ఆయన స్థానంలో శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి రిసోర్స్ సెంటర్‌లో సహాయ వ్యవసాయ సంచాలకులు గా పనిచేస్తున్న సనావుల్లా బదిలీ పై కదిరి కి వచ్చారు.

యాప్‌లపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - ఓబులదేవర చెరువు

యాప్‌లపై అంగన్వాడీలు అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఉందని సిడిపిఒ గాయత్రి, సూపర్వైజర్ విజయ్ కుమారి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలు పోషణ, బాల సంజీవిని, ఫేస్ యాప్, డిహెచ్ఆర్ తదితర వాటిపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆధార్ లేని పిల్లలకు ఆధార్ తప్పనిసరిగా చేయించాలని, ప్రీస్కూల్ జరపాలని చెప్పారు. విధుల నిర్వహణలో ఎలాంటి ఫిర్యాదు రాకుండా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఓడి చెరువు, అమడగూరు, నల్లమాడ మండలాలకు సంబంధించిన అంగన్వాడీలు పాల్గొన్నారు.

ఎస్పీ బాలసుబ్రమణ్యంకు నివాళి

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో గురువారం గాన గంధర్వ ఎస్పీ బాలసుబ్రమణ్యంకు ఘనంగా నివాళు లర్పించారు. బాలసుబ్రమణ్యం 79వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, టిడిపి నేత గ్రీన్ పార్క్ నాగరాజు పూలమాలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు కూడా క్రీడా, కళా స్పూర్తి పెంపొందించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఇఒ గంగప్ప, ఎంజీఎం హెచ్ఎమ్. రంగనాయకులు, అధ్యక్షులు రామలింగప్ప, దయానంద్, ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం స్వరనీరాజన బృంద సభ్యులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

టిడిపి మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రాష్ట్ర మైనార్టీ టిడిపి విభాగం కార్యదర్శి మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటి అమలు చేస్తోందన్నారు. ఈ సంక్షేమం, అభివృద్ధి విమర్శలు చేస్తున్న వైసీపీ నాయకులకు కనపడలేదా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి విశాఖ పరిశ్రమకు రూ.11400 కోట్లు, అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టులకు కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే చెల్లుతుందన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ అమలు చేయనున్నారని ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలులోకి తెస్తున్నారని అన్నారు. దశలవారీగా ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఏడాది లోపలే చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వైసిపి నాయకులు గుర్తించాలని ఆయన సూచించారు.

కార్పొరేట్ల కోసం కార్మిక చట్టాలను కాలరాస్తున్న ప్రభుత్వాలు

సిఐటియు జిల్లా కార్యదర్శి ఈఎస్ వెంకటేష్



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్

ప్రజాశక్తి-హిందూపురం

కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు, హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాలకోసం కాలరాస్తున్నాయని సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్ విమర్శించారు. సమ్మె సన్నాహకంలో భాగంగా గురువారం సివిల్ సప్లై కార్మికులను కలిసి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జెడ్ పి శ్రీనివాసులు, ఈఎస్ వెంకటేష్ మాట్లాడుతూ కార్పొరేట్ల లాభాల కోసం కార్మికులకు ఉన్న చట్టాలను మార్చేస్తూ సవరణ చేయడం సరికాదన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు జూలై 9వ తేదీ సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. మూడు నల్ల చట్టలతో రైతులను, నాలుగు లేబర్ కోడ్లలో కార్మికులను కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు పూనుకున్నారన్నారు. ఇటువంటి కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాలకు సమ్మెల ద్వారా కట్టడి చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. జులై 9 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెతో మోడీ కార్పొరేట్ మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూపురం సిఐటియు పట్టణ కన్వీనర్ విఆర్ రాము, సివిల్ సప్లై యూనియన్ కార్యదర్శి నాగరాజు, కోశాధికారి రాందాసు, హిందూపురం సివిల్ సప్లై యూనియన్ కార్యదర్శి శ్రీరాములు, నాయకులు నారాయణ, మురళి వెంకటేష్ మూర్తి ప్రసాద్, కష్ణమూర్తి, కెర్రి స్వామి, నాగరాజు, రామాంజి పాల్గొనగా వీరికి మద్దతుగా ప్రీకాట్ బి యూనియన్ కోశాధికారి నందీశ్వర తదితరులు పాల్గొన్నారు.

కదిరిలో 'మన ఇంటికి మన ఎమ్మెల్యే'

ప్రజాశక్తి - కదిరి టౌన్

మన ఇంటికి మన ఎమ్మెల్యే కార్యక్రంలో భాగంగా గురువారం కదిరి పట్టణంలోని 20వ వార్డులో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పర్యటించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు మహిళలు ఘన స్వాగతం పలికారు. 20వ వార్డు లో ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో చేసిన అభివద్ధి పై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు, ఆయా శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు



కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

ఆర్టీసీ డిపిటిఒ మధుసూదన్‌కు ఉత్తమ అధికారి అవార్డు

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్



ప్రశంసాపత్రం అందుకుంటున్న ప్రజారవాణాధికారి

జిల్లా ఆర్టీసీ ప్రజా రవాణా అధికారి మధుసూదన్ ఉత్తమ అధికారిగా అవార్డు పొందారు. గురువారం విజయవాడలో రాష్ట్ర రోడ్డు ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆర్టీసీ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమల రావు నుంచి అందుకున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి వాణిజ్య ఆదాయ లక్ష్యాన్ని అత్యుత్తమంగా సాధించి ఆర్టీసీ సేవలను సమర్థవంతంగా అమలు చేసినందుకు ఆయనకు ఈ ఉత్తమ అవార్డు వరించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ గుర్తింపు రావడం పట్ల మరింత బాధ్యతలు పెరిగాయని రాష్ట్రంలో జిల్లా ఆర్టీసీని మొదటి స్థానంలో నిలపాలన్నదే తన ధ్యేయమని పేర్కొన్నారు. అధికారులు ఆర్టీసీ ఉద్యోగులు ప్రధానంగా డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజ్ సిబ్బంది సహకరించి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ అవార్డు ను జిల్లాలోని ఆర్టీసీ ఉద్యోగులందరికీ వచ్చినట్లుగా భావిస్తున్నామన్నారు.

సాగునీటి కాలువల్లోకి వ్యర్థాలు రాకుండా చర్యలు

ప్రజాశక్తి - బుక్కపట్నం

బుక్కపట్నం చెరువు నుంచి పంట పొలాలకు వెళ్లే ప్రధాన కాలువలోకి ఇళ్లలోని మురుగునీరు, వ్యర్థ పదార్థాలు రానీయకుండా చర్యలు చేపట్టాలని సాగునీటి సంఘం ఉపాధ్యక్షుడు సంజీవ రాయుడు కోరారు. ఈ మేరకు ఆయన రైతులతో కలిసి గురువారం పంచాయతీ కార్యదర్శి సాదిక్ భాషా, ఇరిగేషన్ శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంజీవరాయుడు మాట్లాడుతూ చెరువు నుంచి పంట పొలాలకు వెళ్లే ప్రధాన కాలువ ఆక్రమణకు గురవుతోదన్నారు. ఇళ్లలోని వ్యర్థ పదార్థాలు, మురుగునీరు కాలువలోకి వదిలి కాలువలు అధ్వానస్థితికి చేరుకున్నాయన్నారు. కాలువలోకి మురుగునీరు చేరకుండా చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా కాలువలలో చెత్తాచెదారంతో మురుగునీరు నిండిపోయాయని వాటిని తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు ఆదినారాయణ, అక్కులప్ప, నాగభూషణం, కేశవ, కేశప్ప తదితరులు పాల్గొన్నారు.

పంటల బీమా పథకంలో నమోదు చేయించుకోండి

జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం క్రింద పంటల బీమా కొరకు రైతులు నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు కోరారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఖరీఫ్ సీజన్లో దిగుబడుల ఆధారంగా పంటల బీమా కొరకు కంది, వరి, మొక్కజొన్న, ఆముదము, రాగి పంటలకు బీమా వర్తిస్తుందన్నారు. అలాగే నూతన వాతావరణ ఆధారిత బీమా పంటల పథకంలో జిల్లాలో పత్తి, వేరుశనగ, దానిమ్మ, టమోటా పంటలకు బీమా సౌకర్యం ఉందన్నారు. ఈ పథకంలో రైతులు సొంతంగా ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవాలన్నారు. రైతులు ఈ ప్రీమియంను బ్యాంకులలో పంట రుణాలను తీసుకునేటప్పుడు కూడా చేయించుకోవచ్చన్నారు. పంటల బీమా ప్రీమియం మినహాయించుకుంటారన్నారు. ఎకరా కంది పంటకు 102 రూపాయలు, వరి పంటకు రూ. 200, మొక్కజొన్నకు రూ.165, ఆముదము, రాగి పంటలకు 100 రూపాయలు, పత్తి పంటకు రూ.1900, వేరుశనగకు రూ. 640, దానిమ్మ పంటకు రూ.3750, బత్తాయి పంటకు రూ.2750, టమోటా పంటకు 1600 రూపాయలు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ ప్రతికూల పరిస్థితులలో పంట నష్టపోయినప్పుడు బీమా పరిహారం పొందవచ్చని ఆయన తెలిపారు.

కృషి విజ్ఞాన కేంద్రం స్థాపనకు ప్రాథమిక చర్యలు ప్రారంభం

ప్రజాశక్తి - బత్తలపల్లి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో మండలంలోని అప్పరాచెరువు గ్రామం వద్ద ఋషి విజ్ఞాన కేంద్రం (కెవికె) స్థాపనకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. గ్రామీణ ప్రాంత రైతులకు శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయ శిక్షణ అందించేందుకు ఇది కీలక మలుపుగా భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టు అమలులో భాగంగా డాక్టర్ వైఎస్ఆర్ తోటగతి వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిపుణుల కమిటీని ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీలో డాక్టర్. సి. మధుమతి (అసోసియేట్ డైరెక్టర్, రాయలసీమ జోన్) అధ్యక్షత వహిస్తుండగా, సభ్యులుగా డాక్టర్ కె. సుబ్రమణ్యం, డాక్టర్. ఎం. శివప్రసాద్, డాక్టర్. ఎం. బాలకృష్ణ ఉన్నారు. ఈ మేరకు నిపుణుల బృందం అప్పరాచెరువు గ్రామ సమీపంలోని సర్వే నంబర్లు 96, 97, 63లో కలిపి కేటాయించిన 68 ఎకరాల భూమిని గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. భూమి సారవంతత, నీటి వనరులు, రహదారి సౌలభ్యం, భౌగోళిక అంశాలపై సమగ్ర అధ్యయనం నిర్వహించారు. భూమి మట్టి నమూనాలు సేకరించి శాస్త్రీయ పరీక్షల కోసం ల్యాబ్‌కి పంపారు. కమిటీ తమ పరిశీలనల ఫలితాలను జూలై 1 నాటికి ప్రభుత్వానికి నివేదిక రూపంలో సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఆకులేటి భాస్కర్, వీరనారప్ప, సురేంద్ర నాయుడు,కావేటి మల్లికార్జున, గంటాపురం జగ్గు, సాంబ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలిద్దాం

కలెక్టర్ టిఎస్.చేతన్



విద్యార్థులతో కలసి ప్రతిజ్ణ చేస్తున్న కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే తదితరులు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించడానికి దేశ యువతను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కషి చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ టిఎస్.చేతన్ పేర్కొన్నారు. గురువారం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వాకథాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ నుంచి కలెక్టరేట్ మీదుగా గణేష్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ యువత మంచి చెడులను గమనించి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆరోగ్యానికి హానికరమైన వాటికి దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ బారిన పడితే అన్ని కుటుంబాలూ చిన్నాభిన్నం అవుతాయన్నారు. మాదక ద్రవ్యాలు వినియోగం, అమ్మకం, రవాణా, తదితర విషయాలు ఎవరికి తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972కు ఫిర్యాదు చేయాలన్నారు. ఎస్పీ రత్న మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలపై ప్రభుత్వం ప్రత్యేకంగా ఈగల్ టాస్క్ ఫోర్స్ వ్యవస్థను ఏర్పాటును చేసిందన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే బావి భారత పౌరులని, మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్య వినియోగంతో యువత పెడదారిన పడకుండా ఉండాలన్నారు. చివరగా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ, ఎక్సైజ్ శాఖ అధికారి నాగమద్దయ్య, డీఎస్పీ విజయ్ కుమార్, టిడిపి నాయకులు సామకోటి ఆదినారాయణ, ఎల్ఐసి నరసింహులు, జనసేన అబ్దుల్లా, అధికారులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : పిల్లల పట్ల తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా ఉంటూ చిన్న వయసు నుండే క్రమశిక్షణ నేర్పాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవము సందర్భంగా స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహం నుండి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. . ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆప్యాయత అనురాగాలకు దూరంగా ఉన్నప్పుడే పిల్లలు పక్కదారి పట్టి వ్యసనాలకు బానిస అవుతారన్నారు. పిల్లల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ఎలాంటి అవరోధాలు ఉండవని అప్పుడే వారిని ప్రయోజకులను చేసేందుకు దోహదపడుతుందని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శివ నారాయణస్వామి, సిఐలు నారాయణరెడ్డి, ఇతర అధికారులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : మాదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా ఆరోగ్యవంతమైన సమాజ స్థాపన కోసం సమైక్యంగా కృషి చేద్దామని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మారకద్రవ్యాల నిరోధక దినోత్సవ సందర్భంగా గురువారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. అదే విధంగా పోలీస్ శాఖ, పురపాలక సంఘ మెప్మా విభాగం సంయుక్తంగా విద్యార్థులతో కలిసి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సప్తగిరి కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కళాశాలలో జరిగిన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ అనూరాధ అధ్యక్షత వహించారు. పోలీస్ శాఖ అద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అప్ గ్రేడ్ స్టేషన్ సిఐ ఆంజినేయులు అధ్యక్షతన మధుర మీనాక్షి హాల్ సదస్సు జరిగింది. ఈ సదస్సుల్లో అదనపు జిల్లా జడ్జి మాట్లాడుతూమాదకద్రవ్యాలకు బానిసైన వ్యక్తులు మన ఇంటి పరిసరాల్లో ఉంటే అలాంటి వారికి సరైన అవగాహన కల్పించాలన్నారు. హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో సైతం అలాంటి వారికోసం ఒక ప్రత్యేకమైన వార్డు ఉన్నట్లు తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాసరెడ్డి, సీనియర్ న్యాయవాదులు సుదర్శన్, కళావతి, రవిచంద్ర, సంతోషి కుమారి, గురునాథ్, లోక్ అదాలత్ హేమావతి, లైజనింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు, అధ్యాపకులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. పోలీస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టూటౌన్ సిఐ అబ్దుల్ కరీం, మెప్మా డిఎంసి గంగులయ్య, పోలీసులు, మెప్మా సిబ్బందితో పాటు వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి :అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ప్రభుత్వ గురుకుల బాలికల పాఠశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ అధికారులు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలు, అనర్థాలు, ఆరోగ్య సమస్యల గురించి వివరించారు. యువత మత్తుకు బానిస కాకుండా ఆదర్శంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ సిఐ ఎం.ఫరూఖ్, వెంకటాచలం, ఎస్ఐ, పాఠశాల ప్రిన్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్ : డ్రగ్స్ నుండి యువతి యువకులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిమీద ఉందని స్పందన హాస్పిటల్ అధినేత డాక్టర్ బషీర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో యువతను కాపాడుకోవడం ఎలా? అన్న కరపత్రాలను గురువారం ధర్మవరం డీఎస్పీ హేమంత్ కుమార్ చేతులమీదుగా విడుదల చేశారు. అనంతరం డాక్టర్ బషీర్ మాట్లాడుతూ యువత మత్తుకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకుంటోందనితెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం దూర ప్రాంతాలలో కార్పొరేట్ కళాశాలలో, పాఠశాలల్లో డబ్బులు చెల్లించి చదివిస్తున్నారని అయితే కొన్నిచోట్ల మాదకద్రవ్యాలకు అలవాటు పడి విద్యార్థులు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. నేటి యువతీ యువకులు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను గుర్తుపెట్టుకొని ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడాలని తెలిపారు. డీఎస్పీ హేమంత్ కుమార్ మాట్లాడుతూ అనుకోకుండా అలవాటయ్యే డ్రగ్స్ వల్ల యువతి యువకుల భవిష్యత్తు అంధకారమవుతోందని తెలిపారు. యువతి యువకులు తమ భవిష్యత్తును కాపాడుకోవడానికి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పందన హాస్పిటల్ డాక్టర్ రుతిక్, మేనేజర్ బాబా ఫక్రుద్దీన్, దిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

కర్నాటకలో 'పురం' వ్యక్తి హత్య

ప్రజాశక్తి-హిందూపురం

ఆంధ్రా-కర్ణాటక సరిహద్దు కుడుమలకుంటలో వద్ద ఉన్న ఓ బార్ అండ్ రెస్టారెంట్ వద్ద ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి పట్ట పగలే హత్యకు గురయ్యారు. ఆ వ్యక్తి ని గుర్తు తెలియని వ్యక్తులు మద్యం బాటిళ్ల తో పొడిచి చంపినట్లు తెలుస్తోంది. కాగా హతుడు హిందూపురం రూరల్ మండలం తూముకుంటకు చెందిన రవిగా కర్నాటక పోలీసులు గుర్తించారు. ఈ మేరకు కర్నాటక గౌరిబిదనూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అయితే హత్యకు గల కారణాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సుంది. నిందితులను తొండేబావి వద్ద కర్నాటక పోలీసులు అరెస్టు చేసినట్లు సమాచారం. మృతుడు కర్నాటక బార్డర్ లో ఉన్నా ఏఆర్ ఇండస్ట్రీస్ అనే పరిశ్రమలో పనిచేస్తున్నాడు. మృతుడికి భార్య అనుపమతో పాటు జయంత్ (13). శ్యామ్ సుందర్ (10) ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళ మృతి

ప్రజాశక్తి-రొద్దం

తలనొప్పి తాళలేక గత సోమవారం మండలంలోని వైటి రెడ్డిపల్లి గ్రామంలో ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఓ మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. వైటి రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రూప(30) కొన్నిరోజులుగా తలనొప్పితో బాధపడుతోంది. ఈ క్రమంలో సోమవారం తలనొప్పి తీవ్రం కావడంతో తట్టుకోలేక క్రిమిసంహారక మందు తాగింది. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను సమీపంలోని కర్నాటకలో వెంకటాపురం ఆసు పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హిందూపురం ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. ఆమెకు భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు.

మైదుగోళంలో వ్యక్తి దారుణ హత్య

ప్రజాశక్తి-లేపాక్షి

వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన గురువారం మండలంలోని మైదుగోళం గ్రామంలో చోటుచేసుకుంది. అతడి తండ్రి అశ్వర్థప్ప ఫిర్యాదు మేరకు వివరాలు.. తన కుమారుడు బోయ రవికుమార్(37) గత మంగళవారం నుంచి కనిపించడం లేదని బుధవారం అతడి తండ్రి బోయ అశ్వర్థప్ప లేపాక్షి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్ఐ నరేంద్ర, పోలీసులు వెంటనే స్పందించి గ్రామంలో విచారణ చేపట్టారు. ఈ క్రమంలో ఇదే గ్రామానికి చెందిన గోవిందప్ప అతనికి వరుసకు సోదరుడైన ఆనంద్‌ను అనుమానితులుగా భావించి వారిని విచారించగా అసలు విషయం వెలుగుచూసింది. గత మంగళవారం రాత్రి ఆనంద్, గోవిందప్ప రవికుమార్‌తో కలిసి ఓ తోటలో మద్యం తాగారు. సుమారు రాత్రి 9 గంటల సమయంలో ఆనంద్, గోవిందప్ప పదునైన కత్తితో రవికుమార్‌ను హత్య చేసి తల నుంచి మొండెంను వేరు చేసి మృతదేహాన్ని సమీపంలోని నీటి కుంటలో పడేసినట్లు ఒప్పుకున్నారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గుర్తించి బయటకు తీసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హత్యకు వివాహేతర సంబంధమే కారణమని భావిస్తున్నారు.

కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

ధర్మవరం రూరల్ సిఐ ప్రభాకర్, ఎస్ ఐ శ్రీనివాసులు, బత్తలపల్లి ఎస్ ఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో మండలంలోని మల్కాపురం గ్రామంలో గురువారం కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. రౌడీ షీటర్లు, అనుమానితుల గృహాలను తనిఖీ చేశారు. గ్రామ సభ ఏర్పాటు చేసి రాబోయే మొహరం పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలని , గొడవలకు దూరంగా ఉండాలని సూచించారు.

ఎక్సైజ్ స్టేషన్ తనిఖీ

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

ధర్మవరం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌ను అనంతపురం ప్రొఫెషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, పుట్టపర్తి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నరసింహులు గురువారం తనిఖీ చేసారు. నాటు సారాయిపై దాడులు నిర్వహిస్తూ సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రమణి, సబ్ ఇన్స్పెక్టర్ చాంద్‌బాషా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు

ప్రజాశక్తి - బత్తలపల్లి

మండలంలోని రామాపురం గ్రామంలోని చిత్రావతి నదిలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా చేస్తున్నారన్న సమాచారంతో ఆర్డీవో మహేష్, తహశీల్దార్ స్వర్ణలత గురువారం తనిఖీ చేశారు. గురువారం ఉదయం అధికారులు రామాపురం గ్రామానికి చేరుకుని ఇసుక అక్రమ రవాణా చేస్తున్న అనుమానాస్పద ప్రాంతాలను పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా, అనధికారికంగా ఇసుకను తరలిస్తున్న 2 ట్రాక్టర్లను 1 జెసిబిని గుర్తించి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వ నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుకను ప్రభుత్వం కేటాయించిన ప్రదేశాల్లో మాత్రమే సేకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రైతు చేతుల్లో భవిష్యత్తు

ప్రజాశక్తి - చిలమత్తూరు

మండలంలోని చైతన్య రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సంఘం ఆధ్వర్యంలో 5 మండలాలకు చెందిన ఎఫ్‌పిఒ బోర్డు డైరెక్టర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సర్ఫ్ డైరెక్టర్ పద్మావతి మాట్లాడుతూ ఎఫ్‌పిఒలు కేవలం ఉత్పత్తిదారులకే కాకుండా పారిశ్రామిక వేత్తలుగా ఎదిగే అవకాశాలుగా మారాలన్నారు. 'ఫార్మ్ వేద' సంస్థ సహకారంతో ప్రాసెసింగ్, ప్యాకింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారని తెలిపారు. రైతులకు శిక్షణ, మార్కెట్ అవగాహన కల్పించడంతో పాటు గిట్టుబాటు ధరల కోసం చొరవ తీసుకుంటున్నామని చెప్పారు. పారిశ్రామిక వేత్తల ద్వారా రైతులకు మార్గనిర్దేశం చేస్తూ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్ఫ్ డైరెక్టర్ శివశంకర్ ప్రసాద్, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, డిపిఎంలు శ్రీనివాసులు, రామ్మోహన్, గంగాధర్, రామిరెడ్డి, ఎఫ్‌బిఒలు, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నల్లమాడ

ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర ఆదేశించారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి వైపు కలిసి నడుద్దామన్నారు ప్రతి పనిని కొత్తగా ఆలోచించి చేయాలన్నారు స్థానిక ఎస్సీకాలనీలో నెలకొన్న డ్రయినేజీ గురించి 300 ఎకరాలకు దారి లేక ఇబ్బందులు పడుతున్న రైతుల గురించి సిపిఎం నాయకుడు గోవిందు ఎమ్మెల్యే సింధూర రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సమావేశంలో ఎంపిటిసిలు, సర్పంచులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పారిశుధ్య కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి-హిందూపురం

సమస్యల పరిష్కారం కోసం పొరుగు సేవల పారిశుధ్య కార్మికులు చేస్తున్న నిరాహార దీక్షను కొనసాగుతున్నాయి. గురువారం ఈ దీక్షలు మూడవ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా సిఐటియు హిందూపురం పట్టణ కన్వీనర్ విఆర్ రాము వారి దీక్షలకు మద్దతు నిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం మున్సిపల్ అధికారులు కార్మిక సమస్యలపై వెంటనే జోక్యం చేసుకొని కార్మిక సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఇతర కార్మిక సంఘాలని కలుపుకొని మున్సిపల్ ఆఫీస్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు., ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు మల్లికార్జున, కార్యదర్శి జగదీష్, సంయుక్త కార్యదర్శి రామచంద్ర, ఉపాధ్యక్షులు చంద్ర, నాయకులు రామాంజనప్ప, బాబయ్య, మూర్తి, మహిళా నాయకురాళ్ళు కవితమ్మ, గంగ రత్నమ్మ, మహేశ్వరమ్మ, సుబ్బలమ్మ, తదితరులు పాల్గొన్నారు.



నిరసన దీక్షలో నాయకులు, కార్మికులు

ప్రజాశక్తి

తెలుగు దినపత్రిక

విద్యాదర్శిని

అనంతపురం జిల్లా ప్రత్యేక అనుబంధం

8 పేజీలు | శుక్రవారం | 27 జూన్ 2025



ప్రభుత్వ పాఠశాలలను

బలోపేతం చేస్తాం..!



డిఇఒ ప్రసాద్‌బాబు

- ప్రభుత్వ బడుల్లో వసతుల కల్పన
- విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు
- జిల్లా విద్యాధికారి ఎం.ప్రసాద్ బాబు

వార్త 3లో

విద్యాబోధనలో విభిన్నం..ఫలితాల్లో అజేయం...

లీడ్ పౌండేషన్ కోర్సుతో అద్భుత ఫలితాలు సాధిస్తున్న బృహస్పతి విద్యానికేతన్
కరస్పాండెంట్ ఎస్.రవిశంకర్‌ప్రసాద్



ఐఐటి స్టేట్ వైడ్ కాంపిటేషన్ విజేతలను అభినందిస్తున్న కరస్పాండెంట్


కరస్పాండెంట్ ఎస్.రవిశంకర్ ప్రసాద్

ప్రజాశక్తి-అనంతపురం


విద్యార్థుల భవిష్యత్ కోసం విద్యాబోధనలో విభిన్న పద్ధతులు అవలంభిస్తూ ఫలితాల సాధనలో బృహస్పతి విద్యానికేతన్ అజేయంగా నిలుస్తోందని ఆ పాఠశాల కరస్పాండెంట్ ఎస్.రవిశంకర్‌ప్రసాద్ పేర్కొన్నారు. ప్రముఖ లీడ్ ఫౌండేషన్ కోర్సులతో అంతర్జాతీయ ప్రమాణాలతో అనంతపురం నగరంలోని సంఘమేష్‌నగర్‌లోని శ్రీబృహస్పతి విద్యానికేతన్‌లో విద్యాబోధన చేస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ విద్యారంగంలో ఉన్న సుదీర్ఘ అనుభవంతో తాము బృహస్పతి విద్యానికేతన్ హైస్కూల్‌ను నెలకొల్పామన్నారు. విద్యార్థి దశనుంచే పోటీ ప్రపంచానికి ధీటుగా విద్యలో రాణించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. సాధారణంగా విద్యార్థులకు చదువు, పాఠశాల అంటే భయం ఉంటుందన్నారు. ఇలాంటి భయాందోళనలను పోగొట్టేలా బృహస్పతిలో విద్యాబోధన ఉంటుందని చెప్పారు. చదువులో విద్యార్థులకు ప్రోత్సాహం అందించేందుకు ఫీల్డ్ ట్రిప్స్‌కు ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలు, వాణిజ్య వ్యాపారాలు, పలు రంగాలపై అవగాహన కోసం ప్రత్యక్షంగా విద్యార్థులను తీసుకెళ్లి వివరించే ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు. ఎల్‌కెజి, యుకెజి విద్యార్థులకు ఆట పాటలతో విద్యాబోధన ప్రారంభిస్తామన్నారు. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులను రాబోయే శాస్త్రవేత్తలుగా మార్చేలా వారి శక్తిసామర్థ్యాలను పెంచుతున్నామన్నారు. ఇంజినీరింగ్ రంగంలో సుదీర్ఘకాలం అనుభవం ఉన్నందున తాము విద్యార్థులకు చక్కటి విద్యను అందించాలన్న ఉద్దేశంతో పాఠశాల రంగంలోకి అడుగుపెట్టామని చెప్పారు. చదువుతో పాటుగా ఆట పాటలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ప్రీప్రైమరీ నుండి పదవతరగతి వరకు పోటీ ప్రపంచానికి ధీటైన సిలబస్ అందిస్తున్నామన్నారు.

2024-25 విద్యాసంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తమ బృహస్పతి విద్యానికేతన్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారని అదే విదంగా 600 మార్కులకు గాను టి.డి.పూర్ణిత 574 మార్కులు సాధించి హైస్కూల్ టాపర్‌గా నిలిచిందన్నారు. అదే విధంగా పి.సమీరాషేక్ 568, అభినయభద్రి 560, కె.నాగగౌతం 552, జి.అనిష్‌పాతిమా 531, ఎస్.షేక్షావలి 529, డి.తరుణ్ 529, టి.ఎం. వేదాంమృత 515, కె.యశ్వంత్‌కుమార్‌రెడ్డి 506, మార్కులు సాధించారని చెప్పారు. ఇంతటి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులు, అందుకు సహకరించిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.













విద్యార్థుల ప్రగతికి చిరునామా 'శ్రీప్రగతి విద్యానికేతన్'

కరస్పాండెంట్ వరదరాజులు


శ్రీమతి ఎం.సౌభాగ్యలక్ష్మీ
M.A.,M.A.,B.Ed.,PGDCA
హెడ్‌మిస్ట్రస్


శ్రీ డా॥ జి.వరదరాజులు
M.A.,LLB.,B.Sc.,B.Ed.,M.A.M.S.
కరస్పాండెంట్.

ప్రజాశక్తి-అనంతపురం

సాధారణ విద్యార్థులను ప్రతిభావంత విద్యార్థులుగా తీర్చిద్దిడమే 'శ్రీప్రగతి విద్యానికేతన్' హైస్కూల్ లక్ష్యం అని పాఠశాల కరస్పాండెంట డాక్టర్ గిద్దలూరి వరదరాజులు తెలిపారు. ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యను అభ్యశించే వారిలో ఎక్కువ మంది గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నారన్నారు. సిండికేట్ నగర్‌లో చేనేత వృత్తి చేసుకుంటూ తమ పిల్లను చదివిస్తారని చెప్పారు. తల్లిదండ్రుల అశయాలకు అనుగుణంగా శ్రీప్రగతి విద్యానికేతన్ హైస్కూల్ సుశిక్షుతులైన ఉపాధ్యాయ బృందం ద్వారా విద్యాభోదన అందించి వారిని ప్రస్తుత పోటీ ప్రపంచానికి ధీటుగా రాణించేలా కృషి చేస్తోందన్నారు. తమ పాఠశాలలో మధ్యతరగతి తల్లితండ్రులకు అందుబాటులో ఉండే ఫీజులతో విద్యార్థులకు అధునాతన విద్యను బోధిస్తున్నట్లు తెలిపారు. సువిశాల సొంత భవణంలో పచ్చని చెట్ల కింద ఆహ్లాదకర వాతావరణంలో తరగతి గదులు ఏర్పాటు చేశామన్నారు. విద్యాబోధనలో విశేష అనుభవం ఉన్న ఉపాధ్యాయులతో విద్యా భోధన చేస్తున్నట్లు చెప్పారు. తమ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, స్పోకెన్ ఇంగ్లీష్, వ్యాసరచన, స్పోర్ట్స్ వంటి ప్రత్యేక క్లాసులు ద్వారా విద్యార్థుల మానసిక వికాసం కోసం కృషి చేస్తున్నామన్నారు. విద్యలో వెనుక బాటు ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి స్టడీ అవర్స్ లాంటి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులకు అనుగుణంగా ప్రత్యేక బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. గత 27 సంవత్సరాలుగా తమ పాఠశాలను ప్రత్యేకంగా ఆదరిస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులకు ప్రగతి అక్షరాభివందనాలు తెలియ జేస్తున్నట్లు తెలిపారు.

2024-25 విద్యాసంత్సరం పదో తరగతి పరీక్షల ఫలితాల్లో తమ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి వందశాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. కె.ధాత్రి 600 మార్కులకు 566 మార్కులు సాదించి తమ పాఠశాల టాపర్ గా నిలిచిందన్నారు. బి.మనోజ్ 548, ఐ.కాశీవిశ్వనాథ్ 544, టి.చరణ్‌దత్ 543, పి.షాహిద్ రియాజ్ 535, ఐ.విష్ణువర్ధన్ 508, పి.నాగచైతన్య 496 మార్కులు సాధించారన్నారు. అత్యుత్తమ మార్కులు సాదించిన విద్యార్థులు, అందుకు సహకరించిన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.



శ్రీప్రగతి విద్యానికేతన్ భవనం


కె. ధాత్రి (566)


బి. మనోజ్ (548)


పి. తేజస్విని (549/600)


జి. భరత్‌కుమార్‌రెడ్డి (541/600)


జె. రాహుల్ (536/600)


ఆర్. ధరణేశ్వర్ (534/600)


బి. మహేష్ (531/600)

అత్యుత్తమ విద్యాబోధనకు నిలయం

రుద్రంపేట శ్రీ బాలాజీ విద్యామందిర్


కృష్ణాష్టమి సందర్భంగా విద్యార్థులతో కరస్పాండెంట్

కరస్పాండెంట్ కె.జగన్ మోహన్ రెడ్డి


కరస్పాండెంట్ జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

అత్యుత్తమ విద్యాభోదనకు నిలయంగా రుద్రంపేట శ్రీ బాలాజీ విద్యామందిర్ హైస్కూల్ నిలిచిందని కరస్పాడెంట్ కె.జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. తమ అన్న కీర్తిశేషులు కె.రామిరెడ్డి ఆశీస్సులతో రుద్రంపేట పంచాయతీ ఆలమూరు రోడ్డులో శ్రీ బాలాజీ విద్యామందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూలు నర్సరీ నుంచి పదో తరగతివరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులుకు విలువలుతో కూడిన అధునిక విద్యాభోదన, సామాజిక అవగాహణతో పాటు పోటీ ప్రపంచానికి ధీటుగా రాణించేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. తమ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌తో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యాభోదన చేస్తున్నట్లు చెప్పారు. అందువల్లే ప్రతి ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నట్లు తెలిపారు. 2024-2025 విద్యాసంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. జె.తేజశ్విని అనే విద్యార్థిని 600 మార్కులు గాను 549 మార్కులు, జి.భరత్ కుమార్ రెడ్డి 541, జె.రాహుల్ 536, ఆర్.దరణేశ్వర్ 534, బి.మహేష్ 531, జి.హర్షవర్ధన్ 509 మార్కులు సాధించి తమ పాఠశాల టాపర్స్‌గా నిలిచినట్లు తెలిపారు. ఈ విద్యాసంవత్సరం మరింత అధునాతన విద్యా భోదనతో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులుతో విద్యాభోదనతో తరగతులు ప్రారంభించామన్నారు.

'మాస్టర్ మైండ్స్'లో ఆహ్లాదకర వాతావరణంలో విద్యాబోధన


కరస్పాండెంట్ గౌసియాభాను

ప్రజాశక్తి-అనంతపురం

పచ్చని చెట్ల మధ్య ఆహ్లాదకర వాతావరణంలో స్థానిక రాజీవ్‌కాలనీలోని మాస్టర్ మైండ్స్ పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నామని కాలనీవాసులు, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో మెరుగైన విద్యను అందిస్తున్నామని ఆ పాఠశాల కరస్పాండెంట్ గౌసియాభాను పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రజాశక్తితో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు విద్యార్థులకు అధునాతన పద్దతుల్లో విద్యను బోధించేలా మార్పులు తీసుకువస్తున్నామన్నారు. తమ పాఠశాలకు పేద, మధ్యతరగతి విద్యార్థులు ఎక్కువ శాతం వస్తుంటారని వారికి నిర్ణీత ఫీజులతోనే నాణ్యమైన విద్యను అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. విద్యార్థులకు చదువు, పరీక్షల ఒత్తిడి తగ్గించేలా డ్యాన్స్, యోగా తదితర సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఉత్సాహం కలిగిస్తామన్నారు. ఏటా పాఠశాల వార్షికోత్సవం, స్వాతంత్ర్యదినోత్సవం, రిపబ్లిక్‌డే తదితర కార్యక్రమాలు నిర్వహిస్తూ మహనీయుల జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియజేస్తామన్నారు. జనరల్ నాలెడ్జ్, క్విజ్ పోటీలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో దాగి ఉన్న భయాందోళనను పోగొడతామన్నారు. ఇంతటి సహకారం అందిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు, కాలనీవాసులకు, కృతజ్ఞతలు తెలియజేశారు.



మాస్టర్‌మైండ్స్ పాఠశాల

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు

◆ డిఇఒ ఎం.ప్రసాద్ బాబు

ప్రజాశక్తి - అనంతపురం సిటీ



డిఇఒ ప్రసాద్‌బాబు

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు జిల్లా విద్యాశాఖ ద్వారా అన్ని చర్యలూ తీసుకున్నట్లు జిల్లా విద్యాధికారి మండల ప్రసాద్ బాబు తెలిపారు. ప్రజాశక్తి ప్రత్యేక సంచిక సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతం కోసం అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో కలెక్టర్ నేతృత్వంలో పకడ్బందీగా పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన, నిష్ణాతులైన ఉపాధ్యాయులు, పుస్తకాలు, యూనిఫాం, టై, షూష్ వంటి సౌకర్యాలతో పాటుగా ఈ ఏడాది సర్వేపల్లి రాధాకృష్ణ మిత్ర కిట్‌ను అందిచామన్నారు. మధ్యాహ్న భోజనం పథకం నాణ్యతగా అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులూ పడకుండా అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు తదితర సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దష్టి సారించామని తెలిపారు.

ప్ర: ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది ప్రవేశాల పెంపునకు తీసుకున్న చర్చలేమిటి.?

డిఇఒ : ప్రభుత్వ పాఠశాలపై తల్లిదండ్రుల్లో నమ్మకంగా పెంచే దిశలో ప్రత్యేక ప్రణాళికలు చేశాం. ఏడీలు, ఎంఇఒలు, ఉపాధ్యాయులు సమిష్టి కృషి చేసి తల్లిదండ్రుల వద్దకెళ్లి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరాం. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకంతో పిల్లలను చేర్చారు.

ప్ర: బడిబయట పిల్లలను బడిలో చేర్పించేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్నారు.?

డిఇఒ : జిల్లాలో పిల్లల ఎడ్యుకేషన్ సమాచార నివేదిక ఆధారంగా ప్రభుత్వ పాఠశాలల నుంచి వెళ్లిపోయిన విద్యార్థులను గుర్తిస్తున్నాం. వారు వేరే ప్రాంతాలకు వెళ్లారా? లేక బడి మానేశారా? అన్న అంశాలను పరిశీలించాం. మానేసేవారిని గుర్తించి ప్రభుత్వ పాఠశాలలకు రప్పించేలా చర్యలు తీసుకున్నాం.

ప్ర: జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ ఎలా సాగింది.?

డిఇఒ : ఉపాధ్యాయుల ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. ప్రభుత్వ మార్గ దర్శకాలకు అనుగుణంగా బదిలీల ప్రక్రియను నిర్వహించాం. బదిలీలకు సంబంధించి తలెత్తిన సమస్యలను కమిషనరేట్‌కు తెలియజేసి ప్రక్రియను పాం దర్శకంగా నిర్వహించాం. ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధాయుల కోరిక మేరకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో సుమారుగా 4 వేల మందికి పైగా ఎస్‌జిటిలకు మ్యానువల్ ఎంపిక విధానంకు ఆమోదం లభించిండంతో ఆ మేరకు బదిలీ ప్రక్రియను నిర్వహించాం.

ప్ర: జిల్లాలో నాణ్యమైన విద్యను అందించడానికి, ఉత్తమ ఫలితాల సాధనకు ఎటువంటి ప్రణాళికలు అమలు చేయనున్నారు.?

డిఇఒ : 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి మెరుగైన ఫలితాలను సాధించేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందిస్తున్నాం. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకనుగుణంగా ఉపాధ్యాయులను సిద్ధం చేస్తాం. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే ఆ దిశగా కషి చేస్తాం. పదో తరగతి ఫలితాల్లో ఈ సంవత్సరం కొంత మేర ఉత్తీర్ణత శాతం తగ్గింది. ఫలితాలను సమీక్షించుకుని రాబోవు సంవత్సరంలో జిల్లాను మొదటి ఐదు స్థానాల్లో నిలబెట్టే లక్ష్యంతో ముందుకు వెలుతున్నాం.

ఐఐటి ఫౌండేషన్‌కు నెలవు 'గుడ్‌చిల్డ్రన్' ఇంగ్లీషు మీడియం హైస్కూల్


గుడ్ చిల్డ్రన్ హైస్కూల్ నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ మెడల్ విన్నర్స్


గుడ్ చిల్డ్రన్ ఎన్‌సిసి విద్యార్థులతో సిబిఐ మాజీ జేడీ లక్ష్మినారాయణ


గుడ్ చిల్డ్రన్ క్రీడాకారులను అభినందిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ గాజుల చంద్ర

కరస్పాండెంట్ గాజుల చంద్ర

ప్రజాశక్తి-అనంతపురం

విద్యార్థులకు పోటీ ప్రపంచానికి ధీటుగా ఐఐటి, జెఇఇ, నీట్ వంటి పోటీ పరీక్షలకు పాఠశాల స్థాయిలోనే సబ్జెక్ట్ తర్ఫీదు ఇస్తూ విద్యతో పాటు సామాజిక చైతన్యం, క్రీడల్లో రాణించేలా గుడ్ చిల్డ్రన్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ దృష్టి సారించినట్లు స్థానిక మారుతీనగర్‌లోని గుడ్ చిల్డ్రన్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ గాజుల చంద్ర పేర్కొన్నారు. తమ పాఠశాలలో విద్యాబోధనలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ప్రభుత్వ పాఠ్యాంశాలతో పాటు అదనంగా కరికులం ప్రోగ్రామ్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పోటీ ప్రపంచానికి ధీటుగా విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి సాధించే విధంగా జాతీయ విద్యా ప్రమాణాలతో విద్యాభోదన అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.. అనంతపురంలోని మారుతీ నగర్‌లో 1990లో గుడ్‌చిల్డ్రన్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. తమ పిల్లలను కార్పొరేట్ స్థాయిలో చదివించాలన్న మధ్య తరగతి, చిరు ఉద్యోగుల కలలను సాకారం చేయాలన్న ఉద్దేశ్యంతో తాము పాఠశాలను స్థాపించామని గాజుల చంద్ర తెలిపారు. వీటికి తోడుగా విద్యార్థుల తల్లిదండ్రుల వినతి మేరకు నేడు ఆలమూరు రోడ్డులో ప్రైమరి స్కూల్‌ను మరొక బ్రాంచ్ సైతం ప్రారంభించి కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఫలితాలు సాధిస్తున్నామన్నారు. అక్కడే స్పోర్ట్స్ స్టేడియంను ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. సువిశాల, ఆహ్లాదకర వాతావరణంలో పాఠశాలను ఏర్పాటు చేశామన్నారు. పోటీ ప్రపంచానికి ధీటుగా ఐఐటి, జెఈఈ, నీట్ లాంటి విద్యలో రాణించేలా ఫౌండేషన్ విద్యను అందిస్తున్న ఏకైక విద్యాసంస్థ గుడ్‌చిల్డ్రన్ విద్యా సంస్థలు అని అన్నారు. తమ విద్యాసంస్థ ఉమ్మడి జిల్లాలోనే ప్రముఖ విద్యా సంస్థగా గుర్తింపు పొందిందని అన్నారు. అందుకు ప్రధాన కారణం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, మరియు పూర్వవిద్యార్థుల ఆదరణ అని పేర్కొన్నారు.

పది ఫలితాల్లో మేట : 2024-25 విద్యా సంవత్సరంలో గుడ్ చిల్డ్రన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పదోతరగతి పరీక్షల పరీక్షల ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఎం మాధుర్య 600 మార్కులకు గాను 594 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచిందన్నారు. విద్యార్థితో పాటు కె.శైల్యారెడ్డి 592, జి.చిరుశ్రీచౌదరి 591, వి.నిఖిలశ్రీ 591, డి.తహసిన్ 588, ఎస్.జ్యోత్స్న 587, దీక్షిత్‌గౌడ్ 584, కె.సాయిబిందు 581, ఆర్.యశశ్విని 581, కె.రంజిత్‌కుమార్ 581, కె.మధులిక 580, ఎం.అప్సర్‌భాను 580, ఎ.క్రాంతివీర్ 580, ఆర్.జీవన్‌సంతోష్ 580, ఎం.జాన్సీ 579, జి.లిఖిత 573, ఎస్.భాగ్యశ్రీ 572, జి.సుమియానాజ్ 572, బి.క్షీరజ 572, డి.యశశ్విని 571, కె.నాగమంజునాథ్ 570, ఇలా 550 మార్కులు పైబడి 48 మంది విద్యార్థులు సాధించారు. మరో 70 మంది విద్యార్థులు 500 పైబడి మార్కులు సాధించారని తెలిపారు. ఈ ఫలితాలే తమ విద్యాసంస్థ పటిష్ట విద్యాబోధనకు నిదర్శనంగా నిలుస్తాయని అన్నారు. తమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు తాము అందించిన ఫౌండేషన్ విద్య ద్వారా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా మల్టీ నేషనల్ కంపెనీల్లో పనిచేస్తున్నారని, ఎంతో మంది పూర్వ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి రాణిస్తున్నారని తెలియజేసేందుకు సంతోషంగా ఉందన్నారు.

విద్యతోపాటు.క్రీడల్లోనూ...

విద్యార్థుల కోసం ఎన్‌సిసి, ప్రత్యేక క్రీడా సదుపాయం కలిగిన ఏకైక పాఠశాల తమదేనని తెలిపారు. విద్యార్థుల మనోవికాసానికి నృత్యశిక్షణ, సంగీత శిక్షణ తరగతులు, ఏర్పాటు చేసి వారిలోని ప్రతిభా పాటవాలను మరింత మెరుగు పరుస్తున్నామని చెప్పారు. విద్యార్థిని, విద్యార్థులు ఎన్‌సిసి విభాగంలో చేరి కోర్సును పొందుతున్నారని తెలిపారు. జూడో, బాక్సింగ్, లాంగ్‌జంప్, హాకీ లాంటి క్రీడల్లో తమ పాఠశాల విద్యార్థులు 14 మంది రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించారన్నారు. గత 33 సంవత్సరాలుగా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ స్వీయ పర్యవేక్షణలో విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తనకు విద్యారంగంలో ఉన్న 35 సంవత్సరాలకు పైగా విద్యారంగంలో తనకున్న విశేష అనుభవాన్ని జోడించి పాఠశాల డైరెక్టర్ జి.శశికళ పర్యవేక్షణలో, ప్రిన్సిపల్ జిసి.పవన్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్ సాయి సాగర్, ఎన్‌సిసి కేర్‌టేకర్ ఆఫీసర్ జి.జ్యోతి, పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జిపి.కళ్యాణి పర్యవేక్షణలో ఉత్తమ ఫలితాలు సాధించి ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలు మన్ననలు పొందుతున్నామని పాఠశాల కరస్పాండెంట్ గాజుల చంద్ర వివరించారు.


కరస్పాండెంట్ గాజుల చంద్ర, డైరెక్టర్ జి. శశికళ


ప్రిన్సిపల్ జి.సి. పవన్‌కుమార్





















ఉత్తమ విద్యకు చిరునామా శ్రీసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్

అకడమిక్ డైరెక్టర్ సి.మలోబన్న

ప్రజాశక్తి-అనంతపురం

ఉత్తమ విద్యకు చిరునామ శారదా నగర్‌లోని శ్రీసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నిలుస్తుందని అకడమిక్ డైరెక్టర్ సి.మలోబన్న తెలిపారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ శ్రీసాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు ప్రత్యేకత ఉందన్నారు. తాము చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధతీసుకుని విద్యాభోదన చేస్తామన్నారు. బాగా చదివే విద్యార్థులను మరింత పటిష్టమైన విద్యార్థిగా తీర్చిదిద్దతామన్నారు. శ్రీసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో నాణ్యమైన విద్యాబోధనతో పాటు విద్యార్థులకు సామాజిక స్పృహ, నైతిక విలువలు, క్రమశిక్షణను బోధిస్తామన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్, ప్రయోగాత్మకత విద్యాభోదన అందిస్తామని తెలియజేశారు. నర్సరీ నుంచి పదవ తరగతి వరకు ప్రతి విద్యార్థి అభివృద్ధి కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని తెలియజేశారు.

బంగారు భవిష్యత్తుకు 'గౌతమి' హైస్కూల్ బాటలు

కరస్పాడెంట్ బి.రఘునాథరావు



కంప్యూటర్ ల్యాబ్‌లో విద్యార్థులు


కరస్పాండెంట్ రఘునాథరావు

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం నగరంలోని సాధారణ, మధ్యతరగతి తల్లితండ్రుల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా కమలా నగర్‌లోని గౌతమి ఇంగ్లీష్ మీడియం హైస్కూలు నిలుస్తోందని కరస్పాడెంట్ బి,రఘునాథరావు తెలియజేశారు. తమ పాఠశాల నగర నడిబోడ్డున నగర ప్రజలకు చేరువలో నర్సరీ నుంచి పదవ తరగతి వరకు క్లాసులు నిర్వహిస్తునట్లు తెలిపారు. విద్యార్థులు విద్యతో వారి మానసిక వికాసం పెంపుదల కోసం యెగ, అబాకస్, వేదిక్ మ్యాథ్స్ లాంటి ప్రత్యేక తరగుతులు నిర్వహించి విద్యార్థులను బహుముఖ పాఠవాలు ప్రదర్శంచేలే తర్ఫీదును అందిస్తున్నామన్నారు. ఇటీవల విడుదలైన పదోతరగతి ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యుతత్తమ మార్కులు సాదించారని తెలిపారు.

అధునాతన విద్యానిలయం ఎస్‌ఆర్‌కె.ఇంగ్లీష్ మీడియం హైస్కూల్



ఎస్‌ఆర్‌కె హైస్కూల్ భవనం


కరస్పాండెంట్ సునీత


డైరెక్టర్ రమేష్‌కుమార్

కరస్పాండెంట్ కె. సునీత

ప్రజాశక్తి -అనంతపురం

అనంతపురం నగరం సమీపంలోని రుద్రంపేట పంచాయతీ వికాస్ నగర్‌లోని ఎస్.ఆర్.కె.ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ అధునాతన విద్యానిలయంగా నిలిచినట్లు ఎస్‌ఆర్‌కె.హైస్కూల్ నిలిచిందని ఆ పాఠశాల కరస్పాండెంట్ కె.సునీత, అకడమిక్ డైరెక్టర్ టి.రమేష్ కుమార్ తెలిపారు. తమ పాఠశాలలో నర్సరీ నుంచి పదవ తరగతి వరకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు చేత విద్యాబోధన చేయించడమే కాకుండా అధునాత భవంతిలో క్లాసు రూమ్‌లు నిర్వహిస్తున్నట్లు జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రతి తరగతికి ప్రత్యేక కంప్యూటర్ ల్యాబ్‌లు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్పోకెన్ ఇంగ్లీష్, అబాకస్ తరహా విద్యాబోధన తమ పాఠశాల సొంతం అన్నారు. ప్రతి విద్యార్థి కూడా పోటీ ప్రపంచానికి ధీటుగా నిలబడే విధంగా తమ ఉపాధ్యాయ బృందం కృషి చేస్తుందన్నారు. వెనుకబాటు ఉన్న విద్యార్థులపై శ్రద్ధ వహించి ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిలో ప్రతిభా పాటవాలను వెలికి తీస్తున్నామన్నారు. విద్యార్థుల మానసిక వికాసం, ఏకాగ్రతం కోసం యెగాతరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక స్థాయి నుంచే కంప్యూటర్, అబాకస్ శిక్షణతో పాటు ఇంటిగ్రేటెడ్ ఐఐటి, జెఇఇ, నీట్ ఫౌండేషన్ బోధన అందిస్తున్నామన్నారు. విశాలమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన అందిస్తూ స్టడీ అవర్స్‌ను కూడా నిర్వహిస్తున్నట్లు వివరించారు. 2024-25 విద్యాసంవత్సరం పదవతరగతి పరీక్షల ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే గాకుండా అత్యుత్తమ మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇటీవల విడుదలై పది ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు ఎన్.రజిని 581, వి.మెహన 579, ఎ.ప్రియాంక రెడ్డి 572 మార్కులు సాదించి ఎస్‌ఆర్‌కె. హైస్కూల్ టాపర్స్‌గా నిలిచి నట్లు తెలపారు. కె.అనన్యరెడ్డి 542, ఎ.శివకార్తిక్ 536, ఎం.అజయ్ 533, వి.అనూష 518, సి.దీప్తి 511 మార్కులు సాధించి తమ పాఠశాల కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప చేశారని పేర్కొన్నారు.

















దీక్షా కళాశాలలో తొలి ఏడాదే మెరుగైన ఫలితాలు

ప్రజాశక్తి-అనంతపురం

పేదలకు మెరుగైన విద్యను అందించేందుకు దీక్షా కళాశాల అనంతపురం నగరంలో ప్రారంభమైంది. ప్రారంభించిన మొదటి ఏడాదిలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు స్థానిక టివి టవర్ వద్ద ఉన్న దీక్షా కళాశాల కరస్పాండెంట్ సురేంద్రరెడ్డి పేర్కొన్నారు. తమ విద్యార్థులు జూనియర్ ఎంపిసిలో అత్యధికంగా 463/470 మార్కులు సాధించినట్లు తెలిపారు. స్టడీ మెటిరీయల్, సీనియర్ లెక్చరర్స్‌తో స్టడీ అవర్స్, వీక్లీ, మంత్లీ టెస్ట్స్, మోటివేషన్ క్లాసులతో విద్యార్థుల్లో చైతన్యం తీసుకొస్తామన్నారు. అధునాతన ల్యాబ్, బాల, బాలికలకు ప్రత్యేక తరగతి గదులతో నాణ్యమైన విద్యను అందిస్తూ ముందుకెళుతున్నట్లు తెలిపారు.



మోటివేషన్ స్పీకర్, ట్రైనర్‌గా టి.మనోప్రియ రాణింపు

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత క్లాసులు

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం నగరానికి చెందిన టి.మనోప్రియ ఎంతో మంది యువతకు వారి ఉన్నత శిఖరాలు అధిరోహించేలా ప్రేరణ ఇస్తూ మోటివేషన్ స్పీకర్‌గా, ట్రైనర్‌గా రాణిస్తున్నారు. మరోవైపు శివప్రియ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చైల్డ్ డెవలప్‌మెంట్, మహిళల స్వయం సంవృద్ధి సాధించే విధంగా కృషి చేస్తున్నారు. మనోప్రియ, గంపా నాగేశ్వర్‌రావు మోటివేషన్ క్లాసెస్ స్పూర్తిగా తీసుకుని ఈ రంగంలో రాణిస్తున్నారు. ఈ రంగంలో తను రావడానికి ఆమె మేనమామ ఆత్మహత్య చేసుకున్న ఘటన ప్రేరేపించింది. మనిషికి కావాల్సింది ధైర్యం.. డబ్బు, ఆస్తి, అంతస్తు కాదు అన్న విషయాన్ని తెలుసుకుని మోటివేషన్ స్పీకర్‌గా, ట్రైనర్‌గా ఈ రంగాన్ని ఎంచుకున్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో మోటివేషన్ ద్వారా ఈ ధైర్యాన్ని నింపుతున్నారు. అందులో భాగంగా మొదట ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉచితంగా మోటివేషన్ క్లాసులు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. దీంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను శివప్రియ వెల్ఫేర్ సొసైటీ ద్వారా చేస్తూ ప్రజలకు చేదోడువాదోడుగా ఉంటున్నారు. ఈమె ఉత్తమ మోటివేషన్ స్పీకర్‌గా, ట్రైనర్‌గా హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రానికి చెందిన ట్రైనర్‌ల సమావేశంలో ఉత్తమ మోటివేషన్ స్పీకర్‌గా ఇంప్యాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండర్ గంపా నాగేశ్వర్‌రావు, జాతీయ అధ్యక్షుడు రామచంద్రుడు, జాతీయ ఉపాధ్యక్షులు మాధవి, సినీయాక్టర్ ప్రదీప్ చేతులు మీదుగా మొదటి స్థానంలో నిలిచిన టి.మనోప్రియ అభినందనలు అందుకున్నారు.



ఉత్తమ మోటివేషన్ స్పీకర్‌గా, ట్రైనర్‌గా అవార్డు తీసుకుంటున్న మనోప్రియ



శ్రీసత్య ఇంగ్లీషు మీడియం స్కూల్

సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు

శ్రీసత్య ఇంగ్లీషు మీడియం కరస్పాండెంట్ సత్యకళ



శ్రీసత్య ఇంగ్లీషు మీడియం స్కూల్ కరస్పాండెంట్ సత్యకళ

ప్రజాశక్తి-అనంతపురం

సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధిస్తోంది నగరంలోని శ్రీసత్య ఇంగ్లీషు మీడియం పాఠశాల. లిమిటెడ్ విద్యార్థులతో అధునాతన విద్యను అందిస్తుమని స్థానిక సత్యదేవనగర్‌లోని పాఠశాల కరస్పాండెంట్ కె.సత్యకళ పేర్కొన్నారు. ఈ ఏడాది పదో తరగతిలో అత్యధికంగా 578 మార్కులు సాధించామన్నారు. 13 మంది విద్యార్థులు 500 పైచిలుకు మార్కులు సాధించారన్నారు. తమ పాఠశాల విద్యార్థిని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించిందని తెలిపారు. స్కూల్ డే, సరస్వతి పూజ, ఇండిపెండెన్స్ డే, సంక్రాంతి సంబరాలు, సైన్స్ డే, శ్రీకృష్ణాష్టమి వేడుకలు, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో ఉత్సాహం కలిగే కర్యక్రమాలు చేపడుతున్నామన్నారు. నాణ్యమైన విద్యను అందిస్తూ ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

ఇంజనీరింగ్ విద్యకు కల్పతరువు 'పివికెకె'



పల్లె క్రిష్ణ కిషోర్‌రెడ్డి
పివికెకె విద్యా సంస్థల ఛైర్మన్

ప్రజాశక్తి-అనంతపురం

ఏటా వేలాది మంది ఇంజినీర్లు, అగ్రికల్చర్, టెక్నికల్ వీరులను అందిస్తున్నాయి పల్లె క్రిష్ణ కిషోర్ విద్యాసంస్థలు. బి.టెక్, డిప్లొమా, హార్టికల్చర్, ఫార్మసి, డిగ్రీ తదితర కోర్సులతో అనంతపురం జిల్లాలో విస్తరించి విద్యా సంస్థలకు కేంద్ర బిందువుగా నిలిచింది. పివికెకె విద్యా సంస్థల ఛైర్మన్ పల్లె క్రిష్ణ కిషోర్ మాట్లాడుతూ నాడు నాన్న వేసిన విత్తనం నేడు మహావృక్షంగా విస్తరించిందన్నారు. యూనివర్సిటీగా రూపుదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. విద్యార్థులను ఆకట్టుకొనేలా కళాశాలల క్యాంపస్‌లో ఆహ్లాదకర వాతావరణం అమలు చేస్తున్నామన్నారు. సోలార్ పవర్ ద్వారా తమ కళాశాల విద్యార్థులే తయారు చేసిన విద్యుత్‌ను వినియోగించేలా చర్యలు తీసుకున్నామన్నారు. విద్యార్థులు ఒత్తిడి అధిగమించేందుకు 'సోర్ట్స్ టెక్' పేరుతో క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. ఏటా వేలాది మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొనేలా చర్యలు తీసుకుంటామన్నారు. డిప్లొమా విద్యార్థులకు వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసేలా 'స్వాధ్యాయ' సైన్స్ ఫేర్ ఏర్పాటు చేస్తామన్నారు. బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పల్లె ఉమ జ్ఞాపకార్థం అనాథ ఆశ్రమాల్లో పేదలకు అన్నదానం, వస్త్రదానం, తదితర కార్యక్రమాలను తమ విద్యా సంస్థల ద్వారా చేపడుతున్నామన్నారు. విద్యార్థుల్లో సేవాభావం పెంపొందించేలా ఎన్ఎస్ఎస్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఏటా పేద విద్యార్థులను ఎంపిక చేసుకొని ఉచిత విద్యను అందిస్తున్నామన్నారు. ఉత్తమ ప్రమాణాలతో కూడిన విద్యను ఎప్పటికప్పుడు అందించేందుకు సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు.

పివికెకె కళాశాల





విద్యార్థులతో నవభారత్ పాఠశాల కరస్పాండెంట్ కె.సుబ్బారెడ్డి

'మోక్షిత్'లో డిజిటల్ విద్య

ప్రజాశక్తి-అనంతపురం

మారుతున్న కాలానుగుణంగా అధునాతన పద్ధతుల్లో స్థానిక విన్సెంట్ ఫెర్రర్‌నగర్‌లో మోక్షిత్ పాఠశాలలో డిజిటల్ విద్యను అవలంబిస్తున్నారు. ఆధునీకరించిన తరగతి గదులతో నూతన విద్యా విధానానికి శ్రీకారం చుట్టినట్లు పాఠశాల కరస్పాండెంట్ కె.సుబ్బారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మిసుబ్బారెడ్డి తెలిపారు. విద్యా సంస్థను విద్యావేత్తలే నడిపితే ప్రతి విద్యార్థి భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో అత్యుత్తమ బోధన అందిస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి చదువులో రాణించేలా ప్రత్యేక శ్రద్ధతో తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సిసి కెమెరాల పర్యవేక్షణలో విద్యార్థులపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు. కమ్యునికేషన్ స్కిల్స్, మ్యాథ్స్‌పై ప్రత్యేక ఫోకస్ పెడతామన్నారు. మ్యాథ్స్, ఫిజిక్స్, ఇంగ్లీషు సబ్జెక్టులకు ప్రత్యేక ల్యాబ్‌లు, కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు చేశామన్నారు. ఏటా పండుగ విశిష్టతలు తెలిపేలా దినోత్సవాలు నిర్వహిస్తూ విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ అవేర్‌నెస్ తీసుకొస్తున్నామన్నారు. ఉన్నతంగా విద్యను అందించేందుకు కృషి చేస్తామని, సహకరిస్తున్న తల్లిదండ్రులు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

క్రమశిక్షణతో కూడిన విద్య 'శ్రీవివేకానంద' ధ్యేయం

శ్రీవివేకానంద విద్యాసంస్థల కరస్పాండెంట్ కొత్తపల్లి రవీంద్రచౌదరి

ప్రజాశక్తి-అనంతపురం

విద్య అంటే చదువు మాత్రమే కాదు.. క్రమశిక్షణ కూడా ముఖ్యమని శ్రీవివేకానంద విద్యాసంస్థల ద్వారా తెలుస్తోంది. తమ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు కరస్పాండెంట్ కొత్తపల్లి రవీంద్రచౌదరి పేర్కొన్నారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధిస్తూ కార్పొరేట్ పాఠశాలకు దీటుగా విద్యను అందిస్తున్నామన్నారు. గ్రామీణ స్థాయి విద్యార్థులు తమ ప్రతిభను చాటేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. విద్యార్థులకు రోజూ వారు అవలంబించాల్సిన పద్ధతులను ప్రత్యేకంగా వివరిస్తామని తెలిపారు. సువిశాలమైన, ఆహ్లాదకర వాతావరణంలో పచ్చని చెట్ల నడుమ విద్యార్థులకు స్టడీ అవర్స్ ఏర్పాటు చేశామన్నారు. యోగా, ప్రార్థన, తదితర విషయాలపై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు ఉత్తమ ప్రతిభ ప్రదర్శించాలంటే అందుకు తగ్గ మౌలిక వసతులు అవసరమని గుర్తించి



అధునాతన సదుపాయాలు, వసతులతో కూడిన విద్యను అందించి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేరుస్తూనే సమాజానికి ఉత్తమ పౌరులను అందిస్తామన్నారు. కార్పొరేట్ కళాశాలల్లో మాదిరి నీట్, జెఇఇ మెయిన్స్‌తో పాటు డిగ్రీలో నూతనంగా వచ్చిన కోర్సులను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ విద్యార్థులుగా తీర్చిద్దేందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులు, అధ్యాపక బృందం, నాన్‌టీచింగ్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. మరింత మెరుగైన విద్యనందించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.



విద్యార్థులతో కలిసి విజయ సంకేతం చూపుతున్న వివేకానంద కళాశాల కరస్పాండెంట్ కె.రవీంద్రచౌదరి

అధునాతన విద్యకు దిక్సూచి 'నవభారత్'

ప్రజాశక్తి-అనంతపురం

విద్యావ్యవస్థలో ప్రస్తుత మార్పులకు అనుగుణంగా అధునాతన విద్యకు దిక్సూచిగా నిలుస్తోంది నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డు ఆజాద్‌నగర్‌లో ఉన్న నవభారత్ పాఠశాల. పట్టుదల, అకుంఠిత దీక్షతో విద్యార్థులు ప్రతిభ చాటేలా అత్యుత్తమ ఫలితాల సాధనే ధ్యేయంగా కృషి చేస్తున్నామని నవభారత్ పాఠశాల కరస్పాండెంట్ నిట్టూరు శశిభూషణ్ తెలిపారు. విద్యతో పాటు జనరల్ నాలెడ్జ్, కంప్యూటర్ ల్యాబ్, గణిత దినోత్సవం, సంక్రాంతి సంబరాలు, పాఠశాల వార్షిక దినోత్సవం, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులను ఒత్తిడి నుంచి దూరం చేస్తున్నామన్నారు. ప్రణాళికాబద్ధంగా విలువలతో కూడిన విద్యను అందిస్తామన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా సైన్స్ ఫేర్ లాంటి కార్యక్రమాలు నిర్వమిస్తున్నట్లు వెల్లడించారు. ఏటా కృష్ణాష్టమి వేడుకలకు చిన్నపిల్లలతో శ్రీకృష్ణుడి వేషధారణ, సంక్రాంతి విశిష్టత తెలిపేలా సంబరాలు నిర్వహిస్తామన్నారు. ప్లే మెథడ్‌లో నర్సరీ, ఎల్‌కెజి, యుకెజి విద్యార్థులకు విద్యనందించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. కమ్యునికేషన్ స్కిల్స్ పెంపొందించేలా ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తామన్నారు. సబ్జెక్ట్ వైజ్ వీక్లీ టెస్టులు నిర్వహిస్తూ విద్యార్థుల్లో పరీక్షల భయాన్ని తొలగిస్తామన్నారు. రానున్న పోటీ ప్రపంచానికి దీటుగా విద్యను అందించేలా మరింత కృషి, పట్టుదలతో విద్యార్థులకు విద్యను చేరువ చేస్తున్నామన్నారు.



విద్యార్థులతో నవభారత్ పాఠశాల కరస్పాండెంట్ నిట్టూరు శశిభూషణ్

కార్పొరేట్‌కు దీటుగా రావూస్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్



కరస్పాండెంట్ ఎస్.మాధవరావు

ప్రజాశకి - అనంతపురం

విద్యార్థుల తల్లిదండ్రుల ఉన్నత ఆశయాలకు అనుగుణంగా సాధారణ ఫీజులతో కార్పొరేట్‌కు మించి అత్యుత్తమ విద్యాబోధనను అందిస్తున్నట్లు అనంతపురం నగరం ఓబులదేవనగర్ లోని రావూస్ ఇంగ్లీష్ పాఠశాల కరస్పాండెంట్ సకలా మాధవరావు పేర్కొన్నారు. అనంతపురం నగరవాసుల నమ్మకమైన విద్యాసంస్థగా రావూస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నిలిచిందన్నారు. యాజమాన్యమే పాఠశాల ఉపాధ్యాయులు కావడం వల్ల ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ, పర్యవేక్షణతో వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్పొరేట్ విద్యాసంస్థలు మాదిరి ప్రచార ఆర్భాటాలకు వెళ్లకుండా విద్యార్థులకు అత్యుత్తమైన విద్యాబోధన అందించడమే లక్ష్యంతో పాఠశాల యాజమాన్యం ముందుకు సాగుతోందని అన్నారు.



రావూస్ ఇంగ్లీషు మీడియం స్కూల్

అలాంటి కృషితోనే 2024-25 విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించిందన్నారు. తమ పాఠశాల విద్యార్థులు బి.రామచరణ్ 600 మార్కులకు గాను 595 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గాను, ఉమ్మడి జిల్లాలో ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. అదే విధంగా కె.సి.ప్రణయకార్తీక్ 592, ఎం.జశ్వంత్‌రెడ్డి 592, ఎస్.యోగేశ్వర్ 589, జి.హముక్త 589, కె.మోక్షిత్‌రెడ్డి 587, ఎస్.అక్షయ 586, మార్కులు సాధించారన్నారు. ప్రథమ శ్రేణిలో వీరితో పాటు 64మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 590 మార్కులు పైబడి ముగ్గురు, 580 మార్కులు పైడి 10 మంది, 570 మార్కులు పైబడి ఐదుగురు, 550 మార్కులు పైబడి ఏడుగురు విద్యార్థులు సాధించి రావూస్ హైస్కూలు పటిష్ట విద్యాబోధనకు చిరునామాగా నిలిచిందన్నారు. విద్యార్థులు తల్లితండ్రులు తమ విద్యాసంస్థపై ఉంచుతున్న నమ్మకాన్ని మరింత బాధ్యతగా భావించి వారి పిల్లల భవిష్యత్తు కోసం రావూస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం కృషి చేస్తోందని కరస్పాండెంట్ సకలా మాధవ రావు తెలిపారు.


బి.రామచరణ్
595/600


కెసి.ప్రణయ్‌కార్తీక్
592/600


ఎం.జస్వంత్‌రెడ్డి
592/600


ఎస్.యోగేశ్వర్
589/600


జి.హాముక్త
589/600

విజయానికి చిరునామా వివి.మోడల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్

రెసిడెన్సియల్ విద్యార్థులకు ఏసీ సౌకర్యం : కరస్పాడెంట్ కె.రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం నగర సమీపంలోని రుద్రంపేట పంచాయతీ వరసిద్ధి వినాయక(వివి) మోడల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నిలిచిందని కరస్పాడెంట్ కె.రామచంద్రా రెడ్డి తెలిపారు. ఆహ్లాదకర వాతావరణం, సొంత భవనంలో తమ పాఠశాలను రెసిడెన్సియల్, నాన్‌రెసిడెన్సియల్



పాఠశాలగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ విద్యా సంవత్సరం నుంచి రెసిడెన్సియల్ విద్యార్థులకు ఏసీ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. నర్సరీ నుంచి పదో తరగతి వరకు క్లాసులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల యాజమాన్యం స్వీయ పర్యవేక్షణలో అన్ని రకాల సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యాలను విదార్థులకు అందుబాటులో ఉంచామన్నారు. ఈ విద్యాసంత్సరం నుంచి డిజిటల్ క్లాస్‌లు కూడా నిర్వహిస్తామని చెప్పారు. బాల, బాలికలకు ప్రత్యేక హస్టల్ వసతి కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఐఐటి, జెఇఇ వంటి ఫౌండేషన్ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. తమ పాఠశాల స్థాపించిన నాటి నుంచి పదవ తరగతి ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులుతో వంద శాతం ఉత్తీర్ణులు అయ్యారన్నారు. తమ పాఠశాలలో చదివిన చాలా మంది ప్రస్తుతం ఉన్నత స్థాయిలో స్థిరడినట్లు తెలిపారు.





ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో 'ఎన్ఆర్ఐ'

ప్రజాశక్తి-అనంతపురం

సరికొత్త అధ్యాపక బృందంతో, ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్, కార్పొరేట్‌ను తలదన్నేలా ఎన్ఆర్ఐ ఇంటర్నేషనల్ కళాశాల స్థానిక జెఎన్‌టియూ సమీపంలో ప్రారంభమైంది. కళాశాలను నూతన భవనాలు, ఆహ్లాదకర వాతావరణంలో ఏర్పాటు చేసినట్లు కళాశాల ఛైర్మన్ వెన్నపూస విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు. విద్యార్థుల ఉన్నతే లక్ష్యంగా సరికొత్తగా ప్రారంభించామన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు, పట్టణ ప్రాంత విద్యార్థులకు అందుబాటులో ఉన్న ఫీజుల మేరకు విద్యను అందిస్తున్నామన్నారు. కళాశాలలో స్టాఫ్‌నకు ప్రత్యేక డ్రెస్ కోడ్ ధరించేలా చర్యలు చేపట్టామన్నారు. కార్పొరేట్ లుక్‌తో విద్యను విద్యార్థులకు చేరువ చేస్తున్నట్లు తెలిపారు. నూతనంగా ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించేందుకు వస్తున్న విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్ తెలిపారు.


ఎన్ఆర్ఐ కళాశాల ఛైర్మన్
వెన్నపూస విశ్వనాథ్‌రెడ్డి

క్రమశిక్షణ విద్యకు నిలయం నవత ఇంగ్లీషు మీడియం హైస్కూల్

కరస్పాండెంట్ కె.నారాయణరెడ్డి, రంగారెడ్డి


ప్రజాశక్తి-అనంతపురం

విద్యార్థులకు క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందించడమే నవత ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రధాన లక్ష్యమని కక్కలపల్లి పంచాయతీ నవత హైస్కూల్ నిర్వాహకులు కె.నారాయణరెడ్డి, కె.రంగారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు వారు ప్రజాశక్తితో మాట్లాడుతూ విద్యార్థులకు విద్య కన్నా మొదట క్రమశిక్షణ ముఖ్యమని, అది నేర్పిన తరువాతే విద్యను అందించాలనేది తన అభిమతమన్నారు. తమ స్కూల్‌కు గ్రామీణ ప్రాంత విద్యార్థులతో ఎక్కువ అనుబంధం ఉందని తెలిపారు. రైతుల పిల్లలకు ఫీజుతో నిమిత్తం లేకుండా విద్యనందిస్తామన్నారు. విశాల మైన ఆట స్థలంలో క్రీడా పోటీలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని దూరం చేస్తూ. ఎలాంటి కాలుష్యం సమస్య లేకుండా ఆహ్లాదకర వాతావరణంలో విద్యను అందిస్తామన్నారు. హాస్టల్ వసతితో పాటు నాన్ రెసిడెన్షియల్ విద్యార్థులకు బస్సు సౌకర్యం ఉందన్నారు. సులభతర పద్ధతిలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు చెప్పడం వల్ల తమ పాఠశాల విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. తమ పాఠశాల విద్యా ర్థులు 600లకు కె.అరవింద్ 583 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచారన్నారు. పి.అవినాష్ 582, జి.ప్రణతి 579,



ఎం.మంజునాథ్ 569, జి.విష్ణు 564, జి.భాగ్యశ్రీ 561, కె.రుత్విక్ 560, పి.పావని 553, బి.యశ్వంత్ 530, భరత్ 516, శశికుమార్‌రెడ్డి 510, కిరణ్‌కుమార్ 501, వంశీకృష్ణ 500 మార్కులు సాధించారన్నారు. వీరికి పాఠశాల యాజమాన్యం తరఫున అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.



కె.అరవింద్
583/600


టి.అవినాష్
582/600


జి.ప్రణతి
579/600


ఎం.మంజునాథ్
569/600


జి.విష్ణు
564/600


జి.భవ్యశ్రీ
561/600

ప్రజాశక్తి

తెలుగు దినపత్రిక

విద్యాదర్శిని

ప్రత్యేక అనుబంధం

అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా

8 పేజీలు | శుక్రవారం | 27 జూన్ 2025

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ బడులు

- సర్కారు పాఠశాలల్లో పెరగనున్న ప్రవేశాలు
- మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత
- జిల్లా విద్యాశాఖ అధికారి జి.క్రిష్టప్ప

వార్త 3లో

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు 'కెఎల్ఎన్'తోనే సాధ్యం

నవోదయ, సైనిక్ ప్రవేశాల ప్రవేశ పరీక్షల పోటీలకు ప్రత్యేక శిక్షణ

కరస్పాండెంట్ రమేష్

ప్రజాశక్తి కదిరి టౌన్

విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును ఇవ్వటమే కెఎల్ఎన్ ఇన్యుస్టూట్ ప్రధాన ధ్యేయమని ఆ ఇన్యుస్టూట్ కరస్పాండెంట్ రమేష్ పేర్కొన్నారు. విద్యా కుసుమం, విద్యా ప్రదాత కెఎల్ఎన్ ఇన్యుస్టూట్ కరస్పాండెంట్ రమేష్ నల్లచెరువు మండలంలోని ఓ మారుమూల గ్రామంలో పేద మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. అనేక కష్టనష్టాలకు ఓర్చుకొని తన సోదరుని కష్టార్జితం తో పాటు సహకారంతో ప్రభుత్వ హాస్టల్ లో ఉంటూ చదువుకొని ఎంటెక్ పూర్తి చేసి కరువు ప్రాంతంలోని పేద మధ్యతరగతి కుటుంబంలోనీ విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలవాలనే ఆకాంక్షతో కదిరిలో కెఎల్ఎన్ ఇన్యుస్టూట్ నెలకొల్పారు. తన అపారమైన అనుభవంతో పాటు ప్రస్తుతం వేగం పుంజుకున్న కంప్యూటర్ యుగంతో పోటీపడుతూ రేయింబవళ్ళు శ్రమించి ఎంతో మంది విద్యాకుసుమాలను తయారుచేసి సైనిక్, నవోదయ స్కూల్ లో సీట్లు సాధించడంలో సఫలీకృతులయ్యారు. ప్రస్తుతం కదిరి నుండి వందల మంది ఆ స్కూళ్లలో విద్యనభ్యసించే విధంగా చొరవ తీసుకున్నారు. పట్టణంలోని కెఎల్ఎన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు



కరస్పాండెంట్ రమేష్

గమ్యాన్ని చేర్చడంలో కీలక పాత్ర పోషిస్తోంది. అత్యుత్తమ నూతన విద్యా విధానంతో పిల్లలలోని ప్రతిభను గుర్తించి వారి తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యార్థులను విద్యనందిస్తున్నారు. ఈ సందర్భంగా కెఎల్ఎన్ ఇంగ్లీషుమీడియం స్కూల్ కరస్పాండెంట్ రమేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రాబోయే రోజుల్లో సమాజ సేవకు దేశ పునర్నిర్మాణానికి పునాది లాంటివారన్నారు. వారిని ఆ విధంగా తీర్చిదిద్దడానికి తాము కృషఙ చేస్తున్నామన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, సివి. రామన్‌ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయడానికి తాము కృషి చేస్తున్నామన్నారు. నేడు అనేక భయంకర వ్యాధులు నుంచి సైన్స్ ద్వారా ప్రజలకు ఎంతో విముక్తి లభించిందన్నారు . విద్యార్థులు తార్కిక విధానంలో ఆలోచిస్తు, తమలోని ఆలోచనను జోడించాలన్నారు.





ప్లే - వే మెథడ్ టీచింగ్

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధతోపాటు స్పెషల్ క్లాసుల నిర్వహణ, సవరించాల్సిన విషయాలు, మెరుగుపరచాల్సిన విషయాల గురించి ప్రతి పరీక్ష తరువాత తల్లిదండ్రుల ఉపాధ్యాయుల మీటింగ్‌లో చర్చిస్తామని రమేష్ తెలిపారు. విద్యార్థి యొక్క మానసిక వికాసం, విజ్ఞానానికై ఎడ్యుకేషనల్ టూర్లు, సైన్స్ ఫెయిర్ నిర్వహణ లాంటి కార్యక్రమాలు చేపడున్నామన్నారు. విద్యార్థి యొక్క ఆసక్తిని బట్టి వివిధ రకాల స్పోర్ట్స్, యోగా, ఇనోడోర్, ఔట్ డోర్ గేమ్స్ లో ప్రావీణ్యత పొందేటట్లు చేస్తున్నామన్నారు. వారంతపు, నెలవారీ అసెస్మెంట్ల నిర్వహణలో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ కనపర్చుతున్నామన్నారు. విద్యార్థి నైపుణ్యతను పెంచుటకు ప్రశాంతమైన వాతావరణంలో డిజిటల్ క్లాస్ రూముల, సైన్స్ ల్యాబ్, ప్లే గ్రౌండ్, లైబ్రరీ అందుబాటులో ఉన్నాయని వివరించారు. సైనిక్ స్కూల్, నవోదయ స్కూళ్లకు ఎంపికైతే 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యను



సైన్స్‌ఫెయిర్ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శిస్తున్న నమూనాలు

పొందవచ్చునన్నారు, లాంగ్ టర్మ్ కోచింగ్ కొరకు బాలబాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతి ఏర్పాటు చేశామన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన అందిస్తున్నామని చెప్పారు. మ్యాథ్స్, ఇంగ్లీష్, రీజనింగ్ సబ్జెక్టులను షార్ట్ మెథడ్‌లో నేర్పిస్తున్నామన్నారు. దూర ప్రాంతాల విద్యార్థులు కోసం బాల బాలికల కోసం ప్రత్యేక హాస్టల్ సదుపాయం ఉందన్నారు. దేశవ్యాప్తంగా పరిశీలించి సేకరించిన నాణ్యత కలిగిన మెటీరియల్, మోడల్ పేపర్లను విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. డైలీ స్లిప్ టెస్ట్, వీకెండ్, నెలవారీ గ్రాండ్ టెస్టులు, ప్రతి నెలా నవోదయ, సైనిక్ స్కూల్ మాదిరి పరీక్ష (మాక్ టెస్ట్) బయటి ప్రాంతాలకు తీసుకెళ్లి నిర్వహిస్తామన్నారు. 2023-24 విద్యాసంవత్సరం నుండి దేశవ్యాప్తంగా 100 ప్రైవేట్ సైనిక్ పాఠశాలలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రతి నెలా స్టేట్ గెస్ట్ ఫ్యాకల్టీచేత విద్యాబోధన చేయిస్తున్నామన్నారు. తమ స్కూల్‌నుంచి నవోదయకి ఎంతో మంది విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. 2019-20 విద్యా సంవత్సరంలో నలుగురు, 2020-21లో ఆరుగురు, 21-22లో ఎనిమిది మంది, 22-23లో పదిమంది, 23-24లో ఎనిమిది మంది, 24-25 సంవత్సరంలో నలుగురు విద్యార్థులు నవోదయకు ఎంపికయినట్లు చెప్పారు.ప్రస్తుతం తమ ఇన్యుస్టూట్‌లో క్లాసులు ప్రారంభమయ్యాయని, వివరాలకు సెల్‌నెంబర్ 9398629919కు గాని, ఆఫీస్ నెంబర్ 08494-292152 గానీ సంప్రదించాలని కోరారు.

ఉత్తమ విద్యాబోధన, క్రమశిక్షణతోనే విజయం



ప్రతిభా విద్యార్థిని సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి పట్టణంలోని శ్రీ దత్త స్కూల్ విద్యార్థుల ఉన్నత భవిష్యత్తే లక్ష్యంగా ఉత్తమ క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తోంది. మాజీ ఉద్యోగి చింతగుంట దస్తగిరి ఆధ్వర్యంలో రెండు దశాబ్దాలు క్రితం పట్టణంలోని అనంతపురం రోడ్డు జడ్జిల నివాసగృహ సముదాయాలు ఎదురుగా శ్రీ దత్త స్కూల్‌ను ప్రారంభించారు. అప్పటినుండి నేటి వరకు విద్య ద్వారా ఎందరో అక్షర కుసుమాలకు ఈ పాఠశాల తీర్చిదిద్దింది. ఎంతో మందిని ప్రయోజకుల్ని చేసి వివిధ రంగాలలో స్థిరపడేలా చేసింది. ఇటీవల వెలువడిన పది ఫలితాలలో శ్రీ దత్త స్కూల్ విద్యార్థులు ఉత్తమ మార్కుల సాధించి సత్తా చాటారు.

పాఠశాల ప్రత్యేకతలు : విలువలతో కూడిన విద్య, విశాలమైన ప్రాంగణం,



దత్తా పాఠశాల భవనం

పదిలో ఉత్తమ ఫలితాలే లక్ష్యం

దత్త స్కూల్ కరస్పాండెంట్ చింతగుంట దస్తగిరి



కరస్పాండెంట్ చింతగుంట దస్తగిరి

ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాభ్యాసం ఉంటుంది. ఎల్‌కెజి విద్యార్థులకు ప్లేవే మెథడ్ ద్వారా విద్యాబోధన చేస్తున్నారు. విద్యార్థులకు ఎల్‌సిడి ప్రొజెక్టర్ ద్వారా విద్యాబోధన జరుగుతోంది. ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో 1వ తరగతి నుండి కంప్యూటర్ బోధన ఈ పాఠశాల ప్రత్యేకత. విద్యార్థులు సులభంగా ఇంగ్లీష్ లో మాట్లాడేందుకు స్పోకెన్ ఇంగ్లీషు క్లాసుల నిర్వహణ జరుగుతోంది. మారిన విద్యావిధానానికి అనుగుణంగా కాన్సెప్ట్యువల్ స్టాండింగ్ పద్ధతిలో విద్యను అందిస్తున్నారు. విద్యార్థుల మానసిక ఉల్లాసానికి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పాఠశాలలో ప్రత్యేకమైన కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, లైబ్రరీ అందుబాటులో ఉంది. 6వ తరగతి నుండి ఐఐటి ఫౌండేషన్ కోర్స్, నీట్, ఎన్‌టిఎస్ఇ తదితర అంతర్జాతీయ గుర్తింపు గల పరీక్షలకు శిక్షణ ఉంటుంది.దూర ప్రాంత విద్యార్థులకు వాహన సదుపాయం ఉంది.



జాస్మిన్



ఆసిఫ్

రిషి విద్యాలయం.. పిల్లల అభివృద్ధికి నిలయం..!

సువిశాలమైన ఆహ్లాదకర వాతావరణంలో పాఠశాల

అనుభవంతో కూడిన సాంకేతిక విద్యాబోధన

ధర్మవరం కేంద్రంగా అత్యుత్తమ విద్యానిలయం

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తూ, సాంకేతిక విద్యను అందించేందుకు ధర్మవరం కేంద్రంగా రిషి విద్యాలయం ఏర్పాటు అయ్యింది. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణం ఎన్ఎస్.గేట్ రోడ్డులో ఈ ఏడాది ఈ విద్యా సంస్థను విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారు. ఏర్పాటు చేసిన తొలి సంవత్సరమే తల్లిదండ్రుల అభిమానాన్ని చూరగొంది. పట్టణానికి దూరంగా ప్రశాంతమైన, సువిశాల వాతావరణంలో పాఠశాలను ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ భాస్కర్‌రెడ్డి, కరస్పాండెంట్ సి.రవీంద్ర వెంకటరామిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలను నిర్వహిస్తున్నారు. తొలి ఏడాది ఎల్‌కెజి నుంచి 7వ తరగతి వరకు తరగతులను ప్రారంభించారు. ఎఐ అత్యాధునికి కంప్యూటర్ విద్యావిధానంను అందుబాటులోకి తీసుకొచ్చారు. అధునాతన సాంకేతిక విద్యా బోధనను అందిస్తూ విద్యార్థులను అన్ని రంగాల్లో ముందుకు నడిపేలా తరగతి గదులను ఏర్పాటు చేశారు. చదువుతో పాటు సాంకేతిక రంగంలో నిష్ణాతులను చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేలా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు నియమించారు. విద్యారంగంలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిన రిషి పాఠశాలలో ధర్మవరం పట్టణం నుంచే కాకుండా సమీప మండలాల నుంచి విద్యార్థులు చేరారు. విద్యార్థులకు ఆంగ్లంపై మక్కువ పెంచేలా పాఠ్యాంశాలను బోధిస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఇంగ్లీషులో మాట్లాడేలా తర్ఫీదును ఇస్తున్నారు. చదువుతో పాటు ఆటల్లో ప్రత్యేక శిక్షణ ఇచ్చేలా మైదానాన్ని పాఠశాల సమీపంలోని ఏర్పాటు చేశారు. ఐఐటి ఫౌండేషన్ శిక్షణ ఇచ్చేలా పాఠ్యాంశాల బోధన ఉంటోంది. పాఠశాలతో పాటు హాస్టల్‌ను కూడా అన్ని వసతులతో ఏర్పాటు చేశారు. సమీప గ్రామాల నుంచి వచ్చే విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు.



రిషి విద్యాలయం

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ బడులు



జి. క్రిష్టప్ప, జిల్లా విద్యాశాఖ అధికారి

సర్కారు పాఠశాలల్లో పెరగనున్న ప్రవేశాలు
మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత
జిల్లా విద్యాశాఖ అధికారి జి.క్రిష్టప్ప

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలతో పాటు విద్యా విధానంలో ప్రభుత్వం మార్పు తెచ్చినందున కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పని చేయనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి(డిఇఒ) జి.క్రిష్టప్ప తెలిపారు. ప్రజాశక్తి విద్యా ప్రత్యేక సంచిక విడుదల సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ వేసవి సెలవుల అనంతరం ఈ నెల 12వ తేదీ ప్రభుత్వ పాఠశాలలు పున:ప్రారంభమయ్యాయి అన్నారు. జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ నేతృత్వంలో పకడ్బందీగా నాణ్యమైన విద్యా బోధన, నిష్ణాతులైన ఉపాధ్యాయులు, పుస్తకాలు, యూనిఫారం, టై, షూస్, తదితర సౌకర్యాలతో పాటు ఈ ఏడాది సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లను విద్యార్థులకు అందిస్తున్నామ న్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతగా అందించేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బం దులు ఎదురు కాకుండా అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు, బల్లలు, తదితర సౌకర్యాల కల్పనకై ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. పాఠశాల ప్రారంభం నుంచే విద్యార్థులకు అవసర మైన విద్యాసామగ్రిని పంపిణీ చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, విద్యా విధానంపై జిల్లా విద్యాశాఖ అధికారి జి.క్రిష్ణప్ప ఇంటర్వ్యూలో ప్రస్తావించిన అంశాలు..

ప్రశ్న : జిల్లాలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు ఎన్ని ఉన్నాయి? విద్యార్థులు ఎంతమంది ఉన్నారు?

జవాబు : జిల్లాలో మొత్తం 2,011 పాఠశాలలు ఉన్నాయి. ఇందులో ఆదర్శ పాఠశాలలు-10, ప్రాథమిక పాఠశాలలు-1,527, ప్రాథమికోన్నత పాఠశాలలు-226, ఉన్నత పాఠశాలలు-249. గతేడాది లెక్కల ప్రకారం 1,00,605 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ నెలాఖరి వరకూ పాఠశాల ల్లో ప్రవేశాలు ఉంటాయి. ఈ సంఖ్య మరింత పెరగొచ్చు.

ప్రశ్న : ఈ ఏడాది విద్యార్థులు పాఠశాలల్లో చేరడానికి చేపడుతున్న చర్యలు ఏమిటి?

జవాబు : ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది గణనీయంగా విద్యార్థులు చేరే అవకాశం ఉంది. ప్రభుత్వం అందించే విద్యపై తల్లితండ్రుల్లో నమ్మకం పెరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం అవసరమైన పుస్తకాలు, బ్యాగులు, ఇతర కిట్లను ఉచితంగా అందించడమే గాక నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడానికి తగిన ప్రణాళికలు చేపట్టాం. ముఖ్యంగా మౌలిక సదుపాయాలన్ని కల్పిస్తున్నాం. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా విద్యా బోధన ఉంటుంది. వీటిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్చడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. ఎక్కడా ఉపాధ్యాయుల కొరత లేకుండా తగిన చర్యలు చేపడుతున్నాం.

ప్రశ్న: విద్యా హక్కు చట్టం మేరకు ప్రయివేటు విద్యాసంస్థల్లో పేద విద్యార్థులు ప్రవేశానికి తీసుకుంటున్న చర్యలేంటి?

జవాబు : విద్యా హక్కు చట్టం మేరకు ప్రయివేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ప్రవేశాలు ఉండాలి. ఆ నిబంధన మేరకు విద్యార్థులు ఏ పాఠశాలలోనైనా చేరే అవకాశం ఉంటుంది. నిబంధనలు పాటించని ప్రయవేటు పాఠశాలల యాజమాన్యంపై తగన చర్యలు తీసుకుంటాం. జర్నలిస్టుల పిల్లలకు కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ప్రయవేటు పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీతో చేరడానికి అవకాశం కల్పిస్తున్నాం.

ప్రశ్న: జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీలు ఎలా జరిగాయి?

జవాబు : జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా చేపట్టాం. ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయుల కోరిక మేరకు బదిలీలు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా సుమారు 2వేల మందికి పైగా ఉపాధ్యాయ బదిలీలు జరిగాయి. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రయను మ్యానువల్ ఎంపిక విధానం ద్వారా చేపట్టాం. డీఎస్సీ పరీక్షలు ఈ నెలాఖరుకు పూర్తి కానున్నాయి. ఫలితాలు రాగానే ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో వారిని నియమించడానికి చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న : గత విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్ష ఫలితాలు ఎలా ఉన్నాయి? మెరుగైన విద్యా విధానం కోసం చేపట్టే చర్యలు ఏమిటి?

జవాబు : గత విద్యా సంవత్సరం పదో తరగతి ఫలితాలు ఆశించిన స్థాయిలో రాలేదు. ఈ విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాలు సాధించడం కోసం అవసరమైన ప్రణాళికలు చేపడతాం. నాణ్యమైన విద్యా బోధన అందంచేలా ఉపాధ్యాయులను తీర్చిదిద్దుతున్నాం. గతేడాది పరీక్ష ఫలితాలపై సమీక్షించుకొని ఎక్కడ లోపం ఉందో సరిదిద్దుకొని 2025-26 విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాలు సాధించడానికి అవసరమైన చర్యలు చేపడతాం.

ప్రశ్న : బడి బయట పిల్లలను బడిలో చేర్పించడానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

జవాబు : జిల్లా వ్యాప్తంగా మండల విద్యాశాఖ అధికారుల సమాచారం మేరకు ఎంత మంది బడ మానేశారు.. అందుకు కారణాలు ఏమిటి అనే విషయాలను పరిశీలిస్తున్నాం. ఆయా విద్యార్థుల తల్లిదండ్రులను స్థానిక ఉపాధ్యాయులు కలిసి విద్య ప్రాధాన్యతను వివరించి పిల్లలు తిరిగి పాఠశాలల్లో చేర్చడానికి తగిన ప్రచార చైతన్య కార్యక్రమం చేపడతాం. ప్రభుత్వం కల్పిస్తున్న అనేక సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరుతాము.

సక్సెస్‌కు కేరాఫ్ 'సాధన'

ఏటా అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న ఏకైక విద్యాసంస్థ

ప్రజాశక్తి-కదిరి టౌన్

తమ పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు, సమాజం పట్ల బాధ్యత, తదితర మంచి లక్షణాలు కోరుకునే ప్రతి తల్లిదండ్రులకు సరైన ఎంపిక కదిరి పట్టణంలోని సాధన స్కూల్ అని యాజమాన్యం చెబుతోంది. అందుకనుగుణంగానే సాధన స్కూల్ విద్యార్థులు ఏటా అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారు. కదిరి పట్టణంలోని అనంతపురం రోడ్డు పక్కన ఉన్న సాధన స్కూల్ యాజమా న్యం విద్యార్థులు అనుకున్న గమ్యాన్ని చేర్చడం లో, వారి అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తోంది. పాఠశాల ప్రారంభం నుంచి నేటి వరకూ తమ పాఠశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థుల మదిలో ఓ మార్గాన్ని లక్ష్యాన్ని నిర్దేశించి, ఆ లక్ష్యాలను సాధించేలా తీర్చిదిద్దు తోంది. రెండు దశాబ్దాల క్రితం ప్రారంభమైన పాఠశాలలో నేటి వరకూ అక్కడ విద్యనభ్యసిం చిన ఎంతోమంది విద్యార్థులు ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలతో పాటు వ్యాపార రంగంలో స్థిరపడి తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలిగారు. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా సాధన స్కూల్ విద్యార్థులు ఏటా మెరుగైన ఫలితాలు సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో సత్తా చాటుతున్నారు. ఇలా ఎందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపు తున్నారు. మానసిక ఒత్తిడికి గురికాకుండా విద్యతో పాటు క్రీడలను సైతం ప్రోత్సహిస్తూ విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ మానసిక ప్రశాంతతను కల్పిస్తున్నారు.

మా ప్రత్యేకతలు


ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు సువిశాలమైన తరగతి గదులు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా సులభతరమైన విద్యాబోధన. వసతి గృహంలో మూడు పూటలా రుచికరమైన పౌష్టికాహారం. బాల, బాలికలకు ప్రత్యేకమైన హాస్టల్ సౌకర్యం. చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతుల నిర్వహణ. విద్యార్థుల ప్రగతిని గుర్తించి తల్లిదండ్రులతో నిరంతర సమీక్ష. బాల, బాలికలకు క్రికెట్‌లో ప్రత్యేక శిక్షణ. ఇతర క్రీడల పట్ల ఆసక్తి కలిగిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ. వంద శాతం ఫలితాలు. మన సంప్రదాయం, సంస్కృతిపై అవగాహన కోసం ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ. క్రమశిక్షణ, విజ్ఞానం, సంస్కారం ఈ మూడింటిని అందించడమే సాధన స్కూల్ లక్ష్యం. ప్రతి ఏడాది మెరుగైన ఫలితాలు. ఈ నెల 12వ తేదీ నుంచే అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, పాఠశాలలో సంప్రదించాలని కరస్పాండెంట్ ఎస్.గౌస్‌పీర్, ప్రిన్సిపల్ సాదిక్‌బాషా తెలిపారు.



రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంకు సాధించిన విద్యార్థిని యోజనకు అభినందనలు



సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు



పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనన



స్పోర్ట్స్ డే సందర్భంగా సాధన పాఠశాల విద్యార్థుల ర్యాలీ

విద్య, సామాజిక, నైతిక విలువలు పెంచేలా

'ఇక్రా'లో విద్యాబోధన

కరస్పాండెంట్ నాసిర్

ప్రజాశక్తి-కదిరి టౌన్

విద్యతోపాటు సామాజిక నైతిక విలువలను విద్యార్థుల్లో పెం పొందించడమే తమ కర్తవ్యమని 'ఇక్రా' స్కూల్ కరస్పాండెంట్ నాసిర్ తెలి పారు. నాసిర్ తండ్రి కదిరి పట్టణంలో ప్రసిద్ధి చెందిన స్టైల్ కింగ్ టైలర్. ఆయనకు ఉన్నత చదువులు చదవాలనే ఆశ ఉన్నప్పటికీ అప్పటి పరిస్థితుల ప్రభావంతో చదువుకోలేకపోయారు. దీంతో స్వయం ఉపాధి కల్పన కోసం ఎవరిపైనా ఆధారపడకుండా స్వశక్తితో నిలబడేలా టైలర్ వత్తిని ఎంచుకు న్నారు. అందులో తన ప్రత్యేకతను చాటుకుని ప్రజల మన్ననలు చూరగొన్నారు. తనతో పాటు ఎంతోమందికి జీవనోపాధి చూపించారు. తాను చదవలేకపో యినా తన బిడ్డలైన ఉన్నత స్థాయిలో నిలవాలనే ఆకాంక్షతో పిల్లల్ని బాగా చదించారు. అందులో కుమారుడు నాసీర్‌ను ఎంసీఏ చదివించారు. చదువు అనంతరం నాసిర్ కదిరి పట్టణంలో ఇక్రా పాఠశాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఇక్రా స్కూల్ కరస్పాండెంట్‌గా నాసిర్ వ్యవహరిస్తున్నారు. 2020 జూన్ నెలలో కదిరి పట్టణం, మదనపల్లి రోడ్డులో 1 నుంచి 7వ తరగతి వరకు పాఠశాల కొనసాగుతోంది. పాఠశాలలో అత్యుత్తమ విద్యాబోధన అందిచడంతో పాటు పేద, మధ్యతరగతి పిల్లలు కొందరికి ఉచిత విద్యనూ అందిస్తున్నారు. పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న పిల్లలను ఉన్నత స్థానంలో నిలబెట్టడంతో పాటు వారిలో సామాజిక, నైతిక విలువలు పెంపొందించడమే లక్ష్యంగా పాఠశాలను నిర్వహిస్తున్నారు. 2020లో స్కూల్ ప్రారంభించినప్పటి నుంచి పేద మధ్యతరగతి కుటుంబంలోని పిల్లలకు అతి తక్కువ ఫీజుతో విద్యాబోధన అందిస్తున్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించే విధంగా చొరవ తీసుకుని ఆ దిశగా నాసిర్ ముందుకు సాగుతున్నారు.



ప్రశంసాపత్రాలు, మెడల్స్ సాధించిన విద్యార్థులు



కరాటే సాధన చేస్తున్న విద్యార్థులు




పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనన

విద్యార్థుల మేథస్సును పెంచేలా 'జీనియస్'లో బోధన

నర్సరీ నుంచి 7వ తరగతి వరకు తరగతులు:కరస్పాండెంట్ కిశోర్‌కుమార్

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్



చిన్నతనంలోనే చదువులో విద్యార్థుల మేథస్సును పెంచేలా ధర్మవరం పట్టణంలోని జీనియస్ పాఠశాల నిలుస్తోంది. ధర్మవరం పట్టణంలో నర్సరీ నుంచి 7వ తరగతి వరకు కార్పొరేట్ విద్యను పరిచయం చేస్తూ ఈ పాఠశాలను కరస్పాండెంట్ కిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ధర్మవరం పట్టణం చక్రవర్తి థియేటర్ పక్కన చిన్నూరు రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన జీనియస్ పాఠశాల అత్యుత్తమ విద్యాప్రమాణాలకు నిలయంగా నిలుస్తోందని కరస్పాండెంట్ కిశోర్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో పాఠశాల విశేషాలను పంచుకున్నారు. ధర్మవరం పట్టణంలో చిన్నారులకు కార్పొరేట్ తరహా సాంకేతిక విద్యావిధానం బోధించేలా జీనియస్ పాఠశాలను ఏర్పాటు చేశాం. చిన్నారులకు ఆహ్లాదకరమైన చక్కటి వాతావరణంలో విద్యాబోధనను అందిస్తున్నాం. ఇంటిని మరపించేలా ఉపాధ్యాయులు విద్యార్థులను తమ సొంత పిల్లల్లా భావిస్తూ విద్యాబోధన చేస్తున్నాం. చిన్నతనం నుంచే విద్యార్థులకు చదువుతో పాటు, క్రమశిక్షణ, భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశిస్తూ వారిని అన్ని రంగాల్లో చైతన్యం చేస్తున్నాం. అన్ని వసతులతో తరగతి గదులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను ఏర్పాటు చేశాం. చదువుతో పాటు ఆట పాటల్లోనూ ప్రోత్సహిస్తున్నాం. భవిష్యత్తులో క్రీడల్లో రాణించేలా చిన్నతనం నుంచి ఆయా ఆటల్లో శిక్షణ ఇస్తున్నాం. విద్యను వ్యాపార దృష్టితో కాకుండా సామాజిక బాధ్యతగా భావించి విద్యార్థులకు అందించాలన్నదే లక్ష్యంగా పాఠశాలను నిర్వహిస్తున్నాం' అని కరస్పాండెంట్ కిశోర్‌కుమార్ తెలియజేశారు. తల్లిదండ్రులకు ఆకాంక్షలకు అనుగుణంగా భవిష్యత్తులో పాఠశాలను మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు.

అగ్రస్థానం వైపు వివేకానంద పబ్లిక్ స్కూల్ పరుగు

23 ఏళ్లుగా వేలాదిమంది విద్యార్థులకు విద్యాబోధన
ఉన్నత శిఖరాలకు విద్యార్థులు
సామాజిక దృక్పథంతో పనిచేస్తున్న యాజమాన్యం

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్


కరస్పాండెంట్(హెచ్‌పీటీ)

కళ్యాణదుర్గం ప్రాంతంలో 23 సంవత్సరా క్రితం ఏర్పాటు చేసిన వివేకానంద ఇంగ్లీషుమీడియం ప్రైవేట్ పబ్లిక్ స్కూల్ అగ్రస్థానం వైపు పరుగులు తీసుస్తోంది. 2003లో ఏర్పాటు చేసిన ఈ పాఠశాల ఇప్పటి వరకు వేలాది మందికి విద్యాబోధన చేసింది. ఇందులో చదువుకున్న విద్యార్థులు ఉన్నత కొలువులను చేపట్టారు. సామాజిక దృక్పథంతో పనిచేస్తున్న యాజమాన్యం అన్ని వర్గాల ప్రశంసలను అందుకుంటోంది.


వివేకానంద పబ్లిక్ స్కూల్

ఆహ్లాదకర వాతావరణం

వివేకానంద పబ్లిక్ స్కూల్ పట్టణ సమీపంలోని బైపాస్ రోడ్డులో మంచి వాతావరణంలో ఏర్పాటు చేశారు. అనుభవం గల ఉపాధ్యాయులతో విద్యాబోధన సాగుతోంది. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ అన్ని రంగాల్లో వారు రాణించేలా బోధన చేస్తున్నారు. విద్యార్థుల అభివృద్ధే ధ్యేయంగా పాఠశాలను నిర్వహిస్తున్నారు.


కె.నరసింహాచారి, ప్రధానోపాధ్యాయులు


ఈ- కళ్యాణి, జీపీడీ, అమరావతి సెక్రటరీయేట్

వివేకానందలో చదువు.. ఉన్నత కొలువులు..!

వివేకానంద ప్రైవేట్ పబ్లిక్ స్కూల్‌లో విద్యనభ్యశించిన చాలా మంది ప్రస్తుతం ఉన్నత కొలువుల్లో ఉన్నారు. బెళుగుప్ప మండలం రమణేపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి మంజునాథ 2010-11 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించారు. ప్రస్తుతం ఈయన ఎస్ఐ ఉద్యోగం సంపాదించి శిక్షణ పొందుతున్నారు. కళ్యాణదుర్గం శిబావి గ్రామానికి చెందిన కళ్యాణి ఇదే పాఠశాలలో చదివి 2019లో సచివాలయ ఉద్యోగంలో పంచాయతీ కార్యదర్శిగా బోరంపల్లి విధుల్లో చేరారు. అనంతరం గ్రూప్-2 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి జనరల్ అడ్మినిస్టేటీవ్ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్నారు.


మంజునాథ, ట్రైనీ ఎస్ఐ

అంచలంచెలుగా ఎదిగిన ఎస్ఎల్‌వి విద్యాలయం

వందశాతం ఉత్తీర్ణత..-అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్



ఎస్ఎల్‌వీ విద్యాలయం, కరస్పాండెంట్ జయం ఫణి

పట్టణంలోని పాతాంధ్ర బ్యాంకు ఏరియాలో ఏర్పాటు చేసిన ఎస్ఎల్‌వి విద్యాలయం అంచలంచెలుగా ఎదుగుతూ వస్తోంది. ఉత్తమ ప్రతిభతో లక్ష్యంగా సామాజిక ధృక్పథం కల వ్యక్తులు సంయుక్తంగా ఎస్ఎల్‌వి విద్యాలయాన్ని 2016 సంవత్సరంలో ఏర్పాటు చేశారు. 10వ తరగతిలో వందశాతం ఉత్తీర్ణంతో ముందుకెళ్లుతోంది. 2024-25 విద్యాసంవత్సరంలో 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించారు. 14 మంది 10వ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించడంతో యాజమాన్యం మరింత ధృఢసంకల్పంతో నిర్వహణ బాధ్యతలు తీసుకుంది.

అనుభవమైన ఉపాధ్యాయులతో బోధన

లాభాపేక్ష ప్రథమ కర్తవ్యమనేది పక్కనపెట్టి అనుభవమైన ఉపాధ్యాయులతో ఉత్తమ బోధన జరుగుతోంది. ఎక్కువగా విద్యార్థులు చేరికకు ముందుకొస్తున్న వారిలోని నైపుణ్యత, పాఠశాలలోని అవకాశాలను బట్టి చేర్చుకుంటున్నారు. పిల్లలపై యాజమాన్యం, సిబ్బంది ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తోంది.

ఉన్నత విద్యతో విద్యార్థులు

ఎస్ఎల్‌వి విద్యాలయం ఆవిర్భావం నుంచి ఇక్కడ చదివిన పలువురు విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి ఉద్యోగాల్లో రాణిస్తున్నారు. 2017-18 విద్యాసంవత్సరంలో 10వ తరగతి చదివిన టి.భారత్ బీటెక్ పూర్తి చేసి జైపూర్ ఎన్ఐటిలో ఎంటెక్ చేస్తున్నారు. ఇదే విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన దినేష్ కార్తీక్ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ డవలెపర్‌గా రాణిస్తున్నారు. 2020-21 విద్యాసంవత్సరంలో 10వ తరగతి చదివిన అమృత కృష్ణ కోయంబత్తురులో బీటెక్ ఉచిత సీటు సంపాదించాడు. మరో విద్యార్థిని కె.రష్మిత తపాల శాఖలో ఉద్యోగం చేస్తోంది. ఇలా చాలా మంది ఈ పాఠశాలలో చదివి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారు.

బంగారు భవిష్యత్తుకి పునాది.. శ్రీశారద స్కూల్

50 వసంతాలు పూర్తి చేసుకున్న విద్యాసంస్థ


August 15th Celebrations


Sports


Class Room


Childrens Day

ప్రజాశక్తి-కదిరి టౌన్

విద్యార్థుల బంగారు భవిష్యత్తుకి పునాది శ్రీశారద స్కూల్ అని కరస్పాండెంట్ గంటి జయరామ్ తెలిపారు. శ్రీసత్యసాయి బాబా ఆశీస్సులతో 50 ఏళ్ల క్రితం శ్రీశారద విద్యాసంస్థను ప్రారంభించా మన్నారు. మా పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసిన విద్యార్థులు లక్ష్యాలకు చేరువ కావాలనే ఉద్దేశ్యంతో ఉన్నతస్థాయిలో తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రధానంగా పేద విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి అత్యున్నత శిఖరాలను అధిరోహించేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ 50 ఏళ్లలో శ్రీశారద విద్యాసంస్థలో చదివిన విద్యార్థులు ఏరోటిక్, ఏరోస్పేస్, నౌకాదళం, ఇంజినీర్లు, ఎన్ఆర్ఐలు, డాక్టర్లు, ప్రభుత్వ, ప్రయివేట్ రంగ సంస్థల్లో స్థిరపడ్డారన్నారు. డబ్బే ప్రధానంగా కొనసాగుతున్న ఈ రోజుల్లో కూడా తల్లిదండ్రులకు భారం కాకుండా సాధారణ ఫీజులు మాత్రమే వసూలు చేస్తున్నామన్నారు. అయితే కార్పొరేట్‌కు దీటుగా అర్హత, అపార అనుభవం కలిగిన బోధనా సిబ్బంది చేత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. పాఠశాలను కూడా ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహిస్తున్నామన్నారు. ఐఐటి, ఐఐఐటి, నీట్, తదితర పోటీ పరీక్షలకు సైతం అత్యుత్తమ స్థాయిలో శిక్షణ తరగతులు నిర్వహిస్తూ పిల్లలను సన్నద్ధం చేస్తున్నామన్నారు.

మా ప్రత్యేకతలు..

విద్యారంగంలో విశేష అనుభవం గడించి ఉన్నత ప్రమాణాలతో విద్యార్థుల సమగ్ర వికాసానికి తోడ్పాటు. విద్యార్థులకు ఎల్ఇడి ప్రొజెక్టర్ ద్వారా విద్యాబోధన. కాన్సెప్చువల్ అండర్‌స్టాండింగ్ పద్ధతిలో విద్యాబోధన. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధతో కాన్సెప్ట్ బేస్డ్ టీచింగ్ ద్వారా 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యం. ప్రస్తుత ఆధునిక పోటీ ప్రపంచంలో ఎలాంటి ఒత్తిడి లేని విద్యావిధానమే ధ్యేయం. మానసిక, శారీరక అభివృద్ధికి క్రీడలు, క్విజ్ పోటీలు, డిబేట్స్, ఎడ్యుకేషన్ టూర్స్ నిర్వహణ. విద్యార్థులు అన్ని పోటీ పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఆన్‌లైన్ విధానంలో అబ్జెక్టివ్ పరీక్షలు. తల్లికి వందనం, ఇన్‌స్పైర్ వంటి అన్ని ప్రభుత్వ పథకాలు మా పాఠశాలలో వర్తించును. ప్రత్యేక బస్సు సదుపాయం. 2025-26 విద్యా సంవత్సరానికి ఈ నెల 12వ తేదీ పాఠశాలలు పున:ప్రారంభమైనప్పటి నుంచి అడ్మిషన్లు జరుగుచున్నవి. వివరాల కోసం ఫోన్ నంబర్లు-9440868702, 9059905657లను సంప్రదించాలన్నారు.


Field Trip


Teacher's Workshop


School Campus


School Assembly

ఉన్నత విద్యాప్రమాణాలకు నిలయం 'హరీష్'



హరీష్ పాఠశాల

53ఏళ్లుగా రాణిస్తున్న విద్యార్థులు
పోటీ పరీక్షల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు
'పది'లో అగ్రగామి



కె. మైతిలి 592/600 యస్. సఫిరా అంజుమ్ 590/600 యస్. గీతిక నాగసాయి 586/600

ప్రజాశక్తి-కదిరి టౌన్

ఎంతోమంది పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యా ప్రమాణాలతో విద్యను అందించి ఉత్తమ పౌరులుగా తీర్చడంలో హరీష్ స్కూల్ అగ్రగామిగా నిలుస్తోంది. కరువు ప్రాంతంలో ఎంతోమంది విద్యా కుసుమాలను ప్రయోజకుల్ని చేసేందుకు విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నారు. కర్ణాటక రాష్ట్రం మైసూరుకు చెందిన పద్మ శ్రీనివాస్, శ్రీనివాసులు కదిరికి వలస వచ్చి 1972వ సంవత్సరంలో రైల్వేస్టేషన్ రోడ్డులోని పాత పోస్టాఫీసు సమీపంలో హరీష్ స్కూల్‌ను స్థాపించారు. అనంతరం 1992లో కదిరి రూరల్ మండలం యర్రదొడ్డి సమీపంలోకి పాఠశాలను మార్చారు. 2022లో 50ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా జరుపుకుంది.

రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడంలో అప్పటికీ, ఇప్పటికీ హరీష్ స్కూల్ నెం.1గానే నిలుస్తోంది. 52ఏళ్ల కాలంలో వందల మంది ఇంజినీర్లతోపాటు ఇతర రంగాల్లో స్థిరపడేలా గమ్యానికి చేర్చిన ఏకైక సంస్థ హరీష్ పాఠశాల అని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉద్యోగాల్లో స్థిరపడిన బారు చెబుతారు. వైద్యరంగంలో 200 మంది డాక్టర్లను తయారు చేయడంలో హరీష్ పాఠశాల యాజమాన్యం అధ్యాపక బృందం కీలకంగా వ్యవహరించిందని చెప్పవచ్చు. హరీష్ స్కూల్‌లో విద్యను అభ్యసించిన చాలామంది విద్యార్థినీ, విద్యార్థులు ఐఎఎస్, ఐపిఎస్‌లుగా స్థిరపడ్డారు.

చాలామందిని లాయర్లుగా, వందలాది మంది ప్రభుత్వ ఉపాధ్యాయులుగా స్థిరపడ్డారు. దేశ, విదేశాల్లో సాఫ్ట్‌వేర్లుగా, ఎంతోమంది శాస్త్రవేత్తలుగా కొనసాగుతున్నారు.





హరీష్ పాఠశాల స్థాపించిన శ్రీనివాస్ దంపతులు

కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా నూతన విద్యావిధానంలో ఏర్పాటు చేసిన హరీష్ విద్యా సంస్థ విద్యార్థులు క్రీడల్లో కూడా జాతీయ స్థాయిలో సత్తా చాటారు. ఎన్నో పోటీ పరీక్షల్లో మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ర్యాంకులు సాధించి అబ్బురపరిచారు. ఇక్కడ విద్యాభ్యాసం పూర్తి చేసిన విద్యార్థుల్లో ఎంతోమంది ఏరోనాటికల్, నేవి, ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగాలు చేస్తూ తమ ప్రత్యేకత చాటుకున్నారు.

పాఠశాల ప్రత్యేకతలు..

అపార అనుభవం, అంకితభావం, అర్హత ఉన్న ఉపాధ్యాయులతో విద్యాబోధన చేయడం మొదటి ప్రత్యేకత. అలాగే 3వ తరగతి నుంచి ఒలింపియాడ్, నీట్ పరీక్షకు శిక్షణ, 6వ తరగతి నుంచి ఐఐటి ఫౌండేషన్ క్లాసుల నిర్వహణ, వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ, విద్యార్థులందరికీ రెగ్యులర్ స్టడీ అవర్స్, ప్రతివారం క్విజ్, వ్యాసరచన, డిబేట్, స్పెల్ బీ ప్రోగ్రామ్స్ నిర్వహణ పాఠశాలలోని మరో ప్రత్యేకతలు. దీనికితోడు విశాలమైన ఆట స్థలం, పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుంది. పాఠశాల ఆవరణలో విద్యార్థుల కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. బాల, బాలికలకు వేర్వేరుగా హాస్టల్ వసతి, వేర్వేరుగా ప్రత్యేక తరగతులు ఉన్నారు. నాణ్యమైన పౌష్టికాహారం ఇస్తారు. మేనేజ్‌మెంట్, ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణలో ప్రత్యేక స్టడీ నిర్వహణ ఉంటుంది. అబాకస్, వేదిక్ మ్యాథ్స్, స్పోకెన్ ఇంగ్లీష్, ఇంగ్లీష్ గ్రామర్ ప్రత్యేక తరగతులు. ఉత్తమ శిక్షకులతో కరాటే, గేమ్స్, డ్యాన్స్, మెడిటేషన్, డ్రాయింగ్‌లో ప్రత్యేక శిక్షణ ఉంటుంది. హరీష్ పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసిన 200మందికిపైగా డాక్టర్లుగా, వెయ్యి మందికిపైగా ఇంజనీర్లుగా, వందమందికిపైగా ఐఐటీ, ఎన్ఐటిలో, 200 మందికిపైగా ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ తదితర రంగాల్లో, 30 మందికిపైగా యుపిఎస్సి (ఐఎఎస్, ఐపిఎస్)లో స్థిరపడ్డారు. 20 మందికిపైగా సిఎ, వివిధ వ్యాపార రంగాల్లో స్థిరపడ్డారు. ప్రత్యేక బస్సుల సదుపాయం ఉంది.



క్రీడా దుస్తులు పంపిణీ చేస్తున్న హరీష్ పాఠశాల ప్రతినిధులు



హరీష్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు

డ్రీమ్ 'దీక్ష' లైఫ్

విద్యార్థుల 'కలల' పాఠశాల-ఉన్నత ప్రమాణాలతో ఇంటర్ జూనియర్ కళాశాల



దీక్ష పాఠశాల



సర్టిఫికెట్లు సాధించిన చిన్నారులు

ప్రజాశక్తి-కదిరి టౌన్

విద్యార్థులు చిన్నప్పటి నుంచే తాము ఐఎఎస్, ఐపిఎస్, డాక్టర్, ఇంజనీర్, ఉపాధ్యాయుడు.. ఇలా ఎన్నెన్నో కలలు కని.. సాధించుకునేందుకు లక్ష్యాలను ఏర్పాటు చేసుకుంటారు. అలా చదువు రూపంలో వారి కలలను సాకారం చేయాలన్న లక్ష్యంతోనే దీక్ష స్కూల్‌ను ప్రారంభించినట్లు కరస్పాండెంట్ విజయ భాస్కర్, డైరెక్టర్ శంకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో వారు మాట్లాడుతూ ఎంతో ఉన్నత చదువులు చదివిన శంకర్‌రెడ్డి 'దీక్ష' పేరుతో 2023-24 విద్యా సంవత్సరంలో కదిరిలోని మదనపల్లి రోడ్డు కౌలేపల్లి రైల్వేగేట్ వద్ద పాఠశాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 1 నుంచి 8వ తరగతి వరకూ ఐఐటి, నీట్, ఫౌండేషన్‌తో కూడిన విద్యను అందించి పిల్లల ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా చక్కటి ఆహ్లాదకర వాతావరణంలో విద్యాభ్యాసం చేయడంతోపాటు విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఉన్నత ప్రమాణాలతో జాతీయ స్థాయిలో సత్తా చాటేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి పరీక్షలకు సైతం సన్నద్ధం చేసే విధంగా రాష్ట్ర సిలబస్‌తోపాటు జాతీయ సిలబస్‌ను బోధిస్తున్నామన్నారు. ప్రతి తరగతి గదిలో ప్రతి సెక్షన్‌కి 25 మంది మాత్రమే ఉంటారన్నారు. ప్రతి క్లాసుకు సబ్జెక్టు టీచర్‌తోపాటు, అసోసియేట్ టీచర్‌ను ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థిపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు వివరించారు. జాతీయ స్థాయి పరీక్షలకు సన్నద్ధమయ్యే 4, 5 తరగతుల విద్యార్థులకు మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టుల్లో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని స్పోకెన్ ఇంగ్లీష్, ఐఐటి, జెఇఇ నీట్ సిలబస్‌ను బోధించేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ప్రతి వారం ఫౌండేషన్ టెస్టు ఉంటుందన్నారు. అలాగే రోజూ ఆటలు ఉంటాయన్నారు. దీక్ష స్కూల్ నుంచి విద్యార్థులను గమ్యానికి చేర్చడానికి కదిరితో పాటు చుట్టు పక్కల ప్రాంతాలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు వివరించారు.



కరస్పాండెంట్ విజయభాస్కర్, డైరెక్టర్ శంకర్‌రెడ్డి



పాఠశాలలో విద్యార్థులు

క్రమశిక్షణకు మారుపేరు 'మంగళకర'



మంగళకర విద్యాసంస్థల భవనం

విశాలమైన పాఠశాల భవనాలు అధునాతన ప్రయోగశాలలు

అనుభవం కలిగిన అధ్యాపకులతో బోధన

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

జిల్లాలో మంగళకర విద్యాసంస్థలకు మంచి ఆదరణ ఉంది. మెరుగైన విద్యను అభ్యసించడానికి విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించి అనుభవం ఉన్న అధ్యాపకులచే బోధన అందిస్తున్నారు. శ్రీ సత్య సాయి జిల్లా జగరాజుపల్లి గోరంట్ల రోడ్డు లో గల విశాలమైన పాఠశాల భవనాలు ఆధునిక ప్రయోగశాలలు ఉన్న మంగళకర విద్యాసంస్థలు క్రమశిక్షణతో విలువలు కలిగిన విద్యను అందించడంలో పేరుగాంచాయి. మూడు దశాబ్దాలుగా మంగళకర విద్యాసంస్థలు జిల్లాలో పేరుగాంచాయి. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ కళాశాలలో నడుస్తున్నాయి. మంగళకర ఎడ్యుకేషనల్ మేనేజింగ్ ట్రస్టీ చైర్మన్ ఎస్. సురేష్ కుమార్, ఆర్య ప్రకాష్ ఎగ్జిక్యూటివ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ విద్యాసంస్థలు దిగ్విజయంగా నడుస్తున్నాయి. గ్రామీణ ప్రాంత విద్యార్థిని, విద్యార్థులకు అందుబాటులో ఫీజులు, సువిశాలమైన కళాశాల ప్రాంగణం భవనాలతో పాటు అనుభవంతో అంకితభావంతో గల అధ్యాపక బృందం పనిచేస్తోంది. వారాంతపు, నెలవారి పరీక్షలు నిర్వహిస్తూ ప్రతి మూడు నెలలకు ఒకసారి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహిస్తున్నారు. విద్యార్థుల మానసిక ఒత్తిడికి లోను కాకుండా చదువు పట్ల ఆసక్తిని పెంచే విధంగా ప్రముఖులచే ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. అధునాతనమైన ప్రయోగశాలలు మానసిక శారీరక ఆరోగ్య పరిరక్షణకు యోగా, ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. బాల బాలికలకు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పిస్తున్నారు. విద్యార్థులకు వివిధ కోర్సులలో ప్రత్యేకంగా బోధన చేస్తుంటారు. ఈ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఏటా రాష్ట్ర, జిల్లాస్థాయిలో ఆత్యుత్తమ ఫలితాలను సాధిస్తూ మంగళకర ఆణిముత్యాలుగా రాణిస్తున్నారు. ఆటల పోటీలను ప్రోత్సహిస్తున్న కారణంగా పలు ఆటల పోటీలలో విద్యార్థులు రాష్ట్ర, జిల్లాస్థాయి బహుమతులు సాధిస్తున్నారు. బాల బాలికలకు ప్రత్యేక హాస్టల్ నడుపుతున్నారు. ఏటా సైన్స్ క్విజ్‌లు, విద్యార్థులచే తయారు అయిన సైన్స్ నమూనా విజ్ఞాన ప్రదర్శనను నిర్వహిస్తున్నారు. ఇన్ని సౌకర్యాలు ఉన్నందునే ఆ పాఠశాలలో కళాశాలలో విద్యను అభ్యసించాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ముందుకు వస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సురేష్ కుమార్, ఆర్య ప్రకాష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. పేద విద్యార్థులకు అయితే ఫీజులో రాయితీ ఇస్తున్నామన్నారు. మంగళకర కు ఇంత మంచి పేరు రావడానికి అధ్యాపకులు, సమిష్టి కృషి అని అన్నారు.




మంగళకళ ఎడ్యుకేషనల్ మేనేజింగ్ ట్రస్టీ ఛైర్మన్ సురేష్ కుమార్, ఆర్యప్రకాష్



సుమశ్రీ



జ్యోష్న



అక్షయ

అత్యుత్తమ ఫలితాలకు కేరాఫ్ 'లయోలా'

'పది'లో సత్తా చాటిన విద్యార్థులు
ప్రతి ఏడాదీ ఉత్తమ ఫలితాలు
కరస్పాండెంట్ పి.శంకర్ నాయుడు

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ అత్యుత్తమ ఫలితాలకు కేరాఫ్ అడ్రస్‌గా ధర్మవరం పట్టణం సాయినగర్ సిద్ధయ్యగుట్ట వద్ద ఉన్న లయోలా ఇంగ్లీషు మీడియం పాఠశాల నిలుస్తోంది. విద్యారంగంలో అనుభవజ్ఞులైన పాఠశాల కరస్పాండెంట్ పి.శంకర్‌నాయుడు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలను సాధిస్తూ విజయపరంపర కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల నిర్వహణ, విద్యార్థుల ఉత్తీర్ణతకు తీసుకుంటున్న చర్యలను ప్రజాశక్తికి తెలియజేశారు. నర్సరీ నుంచి 10వ తరగతి వరకు పాఠశాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సాధారణ విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ ఇచ్చిన మెరుగైన ఫలితాలు సాధించేలా తమ పాఠశాలలో శిక్షణ ఇస్తున్నామని తెలియజేశారు. లయోలా విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు తెలియజేశారు. పరీక్షలకు సన్నద్ధం చేయడంలో ప్రత్యేక ప్రణాళికను ఆచరిస్తున్నామని తెలియజేశారు. విద్యార్థుల తరగతి ఏదైనా మెరుగైన విద్యాబోధన అందించేలా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను ఏర్పాటు చేశామన్నారు. ఒత్తిడి లేని ఉల్లాస భరిత విద్యా బోధన అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ ఏడాది పది ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని తెలియజేశారు. ప్రతి వారం స్లిప్ టెస్టులు నిర్వహిస్తామన్నారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి మరింత మెరుగైన శిక్షణ ఇస్తూ ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు. 24 గంటలూ పాఠశాల సిసి కెమెరాల పర్యవేక్షణలో ఉంటుందన్నారు. 3 నుంచి 10వ తరగతి వరకు బాలురకు హాస్టల్ వసతిని ఏర్పాటు చేశామన్నారు. పి.సుమనశ్రీ 587 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచిందన్నారు. కె.జ్యోష్న 558, వై.అక్షయ, వి.మారుతీప్రసాద్, 540, యు.యశ్వంత్ 537 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ చాటారు.



మారుతీప్రసాద్



యశ్వంత్

విద్యార్థుల ప్రగతి బాట 'శ్రీ శ్రీనివాస'

చిన్నారులకు అత్యుత్తమ విద్యాబోధన
కరస్పాండెంట్ వరలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు వెంకట పెరుమాళ్



శ్రీ శ్రీనివాస ఇంగ్లీషుమీడియం పాఠశాల భవనం



పాఠశాల హెచ్‌ఎం వెంకట పెరుమాళ్

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థులకు ప్రగతికి ధర్మవరం పట్టణంలోని శ్రీ శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాల బాటలు వేస్తోంది. ఆహ్లాదకరమైన వాతావరణంలో చిన్నారుల మేధస్సుకు పదును పెట్టేలా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో శిక్షణ ఇస్తున్నారు. 1వ తరగతి నుంచే అత్యుత్తమ విద్యా బోధన అందించేలా ఈ పాఠశాలను ధర్మవరం పట్టణం శాంతినగర్‌లో కరస్పాండెంట్ టి.వరలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు టి.వెంకట పెరుమాళ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు ప్రజాశక్తితో మాట్లాడుతూ.. సాధారణ విద్యార్థులకు మెరుగైన శిక్షణ ఇస్తూ చదువులో ముందుకు సాగేలా తర్ఫీదు ఇస్తున్నామన్నారు. 'ధర్మవరం పట్టణంలో గత 20 సంవత్సరాలుగా శ్రీ శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ ద్వారా క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. సాంకేతిక మేళవింపుతో చిన్నారులకు అర్థమయ్యేలా విద్యాబోధన చేస్తున్నామని తెలియజేశారు. మారుతున్న విద్యా ప్రమాణాలకు అనుగుణంగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో శిక్షణ అందిస్తున్నామన్నారు. కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా విద్యార్థులను చదువుతో పాటు, అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. సాధారణ ఫీజులతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చెప్పారు. పచ్చని చెట్ల కింద ఆహ్లాదకర వాతావరణంలో తరగతి గదులు ఏర్పాటు చేశామన్నారు. ప్రాథమికోన్నత విద్యను దృష్టిలో ఉంచుకుని వెనుకబడిన విద్యార్థులను ముందుకు తీసుకెళ్లేలా ప్రత్యేక ప్రణాళికతో ఉపాధ్యాయులతో బోధనను అందిస్తున్నట్లు తెలియజేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చేరువగా తక్కువ ఫీజులతోనే పాఠశాలలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి తరగతి గదికి పరిమిత సంఖ్యలో విద్యార్థులను చేర్చుకుంటున్నట్లు తెలియజేశారు. విద్యార్థుల మానసిక ఉత్తేజానికి క్రీడలు, కరాటే, యోగా, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. గణితంలో మెళకువలు నేర్పించేందుకు అబాకస్ ఆవేదిక్ మాథ్స్‌ను నేర్పుతున్నామన్నారు. విశాలమైన తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్‌ను అందుబాటోల ఉంచామన్నారు. చిన్నారులపై అధిక ఒత్తిడి లేకుండా ఆడుతూ, పాడుతూ వారు పాఠశాలలో గడిపేలా అన్ని చర్యలూ తీసుకుంటున్నామన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా విద్యార్థులకు అధునాతన సదుపాయాలు, వసతులతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేస్తామని వరలక్ష్మి, వెంకట పెరుమాళ్ తెలియజేశారు.